శ్రీరామప్రవాసము

ఇత్యాది

మ॥ రా॥ రా॥ ద్రోణంరాజు సీతారామారావుగారిచే

రచియింపఁబడి,

రాజమండ్రివాస్తవ్యులును బుక్కుసెల్లరునగు

కర్రా అచ్చయ్యచేఁ

ప్రకటింపఁబడినది.

మొదటికూర్పు, 1000.

స్కేప్ అండ్ కంపెనీ ముద్రాక్షరశాలన్ముద్రితము.

1914

 [0-2-0 ఁణాలు.

పీఠిక.

ఇందు కైక దశరథునివరంబులు కోరినది మొదలుకొని, రాముండు వనంబులకేగి, సీతను గోల్పోవువరకును వ్రాయబడి శ్రీరామ ప్రవాసము నామంబీయఁబడినది. కథాసంగ్రహం బందఱికిని దెలిసినదే యగుటం జేసి విస్తరించి వ్రాయలేము. రామకథయందుండు గౌరవముచేతనైనను నానాటకంబులను దప్పక జదువుదురని నానమ్మకము. ప్రమాదవశంబున నిందుఁ గలిగిన దోషంబులకుఁ బండితులు నన్ను క్షమింపఁ బ్రార్థితులు.

రాజమండ్రి.

ఇట్లు,
ద్రోణంరాజు సీతారామారావు.

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

పురుషులు.

1. దశరథుఁడు—సాకేతపురాధిపతి.
2. రాముఁడు. } దశరథుని సుతులు.
3. లక్ష్మణుఁడు. } దశరథుని సుతులు.
4. భరతుఁడు. } దశరథుని సుతులు.
5. శత్రుఘ్నుఁడు. } దశరథుని సుతులు.
6. వసిష్ఠుఁడు—ముని.
7. సుమంత్రుఁడు—రథసారథి.
8. గుహుఁడు—నిషాదుడు.
9. ఖరుఁడు. } రక్కసులు.
10. దూషణుఁడు. } రక్కసులు.
11. రావణుఁడు—లంకాపురాధీశ్వరుఁడు.
12. మారీచుడు—రక్కసుడు.

స్త్రీలు.

1. కైక—దశరథునిభార్య.
2. మంధర—దాసి.
3. శూర్పణఖ—రావణుని చెల్లెలు.

శ్రీ రా మ ప్ర వా స ము.

నాంది.

చ॥ జనకుని సత్యవాక్యమును ♦ సాకసమొప్పఁగఁగావ; జానకీ
వనితయు ననుఁగుతమ్ముఁడును ♦ భక్తి మెయిఁ దన వెంటరాఁగ న
వ్వనములకేగి రక్కసుల ♦ భంజన జేసినయట్టి రాముఁడా
మనుకులవార్ధిచంద్రుఁడు శు♦భంబుల మీకిడుఁగాత సత్కృపన్

అతివిస్తరంబేల? (తెరవంకఁజూచి) మారిషా! నీవొకసారి యిటురమ్ము.

మారి—(ప్రవేశించి) ఆర్యా! ఏమిసెలవు?

సూత్ర—మారిషా! ఈసభ్యులు నన్నుఁ బిలిచి జనకాజ్ఞను నౌదలపైఁ దాల్చి రాముం డరణ్యంబునకు, భార్యయు తమ్ముండును వెంట నేగ, బోవుట కేమికారణమో యయ్యది తెలుపు నాటకంబును బ్రదర్శింపుమని యాజ్ఞనిచ్చిరి.

మారి—ఓహో శ్రీరామచంద్రుని పవిత్రచరిత్రమా! దేవా! ఇప్పుడు మనము ప్రదర్శింపఁబోవు నాటకనామం బెయ్యది?

సూత్ర—నీవెఱుంగవా? శ్రీరామప్రవాసము. ద్రోణంరాజు సీతారామరాయవిరచితంబగు శ్రీరామచరిత్రసంబంధమైన మూఁడు నాటకంబులయందును నిది రెండవయది.

మారి—ఓహో! దీని కాతఁడా గ్రంథకర్త. ఇయ్యది ప్రదర్శించి సభ్యులను మన మానందపఱుపఁగలమా? లేమా యని సందియంబు జనించుచున్నది. (ఆలోచించుచున్నాఁడు)

సూత్ర—తే॥ గీ॥ రామచంద్రు నేరీతి న♦రణ్యములకుఁ
బంపఁగల్గుదు సంచును ♦ భావమందు
సందియంబందు దశరథు ♦ జాయపగిది
శంకనొందెదవేల నీ ♦ స్వాంతమందు.

మిత్రమా! సభ్యులందఱును సరసులు. గుణంబులే గ్రహింతురు. ఇంక సందియంబందక ప్రస్తుతకార్యంబునఁ బ్రవర్తింతము. రమ్ము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రస్తావన.

శ్రీరామప్రవాసము.

ప్రథమాంకము.

[కైక—సౌధము, మందరప్రవేశము]

మంద—(స్వగతము) ఏమి చెప్పుదు ! నేఁ డీసాకేతపురం బిట్లలంకరింపఁబడినది. ఆహా ! ఏమి యీపురవైభవము.

సీ॥ ఎచ్చోటఁ జూచిన ♦ నచ్చోట వినుపించు
మంగళారవము లు♦ప్పొంగ మనము
ఏఛాయ దిలకింప ♦ నాఛాయఁ గనుపించు
మాధవుభజియించు ♦ భక్తసమితి
ఏప్రక్కఁ గనుగొన్న ♦ నాప్రక్కఁ గన్పించు
వారాంగనల యాట ♦ పాటసొంపు
ఏజాడవీక్షింప ♦ నాజాడఁ గనుపించు
జయరఘూత్తమయను ♦ శబ్దజాల
తే॥ గీ॥ మిల్లు మంగళోపేతమై ♦ యెన్నరాని
శోభకును నిక్కయాచును ♦ సొంపుగుల్కు
భవ్యసాకేతనగరంబు ♦ వర్ణనంబు
నేయఁ దరమానె వేనోళ్ళ ♦ చిలువకైన॥

తే॥ గీ॥ ప్రతిగృహంబందు ననఁటి కంబములనాటి
తోరణంబుల గట్టిరిం పార ; ద్యుమణి
దీప్తి ఖండింపఁ బెట్టిరి దీపసమితి
పరమసుగుణాఢ్యు లిప్పుర వాసులెల్ల.

(ఎదుటఁజూచి) భళిరా !

మ॥ అలదేవేంద్రు సతీశిరోమణి మహా యంతఃపురంబుల్ మహో
జ్వలరీతిన్ విలసిల్లుదీపములు మదిన్ భావించి వీక్షింపఁగా
నలమార్తాండుఁడు నేలకుం దిగెను నుద్యత్కాంతినన్నట్లు, భూ
తలనాథాత్మజు రాము సౌధమున సత్కాంతిం బ్రకాశించెనున్.

ఈపురంబిట్లు శృంగారించుట కేదియో యొక గొప్ప కారణముండి తీరవలయును. శ్రీరామజననమహోత్సవమునకైనను నింత శృంగారించి యుండలేదు. రెండురోజులనుండి యిల్లువిడిచి రాకపోవుటచేత వార్తలేమియుఁ దెలియుటలేదు. అదుగో ! యెవ్వఁడో వృద్ధకంచుకి యిట్లు వచ్చుచున్నాఁడు. ఆతనిని గనుంగొనిన నీయుదంతంబంతయు సమగ్రంబుగఁ దెలియును. (పరిక్రాంతిరిగి చూచి) ఓయీ ! కంచుకీ ! నేఁ డీపురం బింతశృంగారించుటకుఁ గతంబేమియో చెప్పఁగలవా !

[తెరలో]

ఏమి ! నీకుఁదెలియదా. ప్రతిగృహంబులు నలంకరింపఁబడినవి.

మ॥ వినుమీ పంక్తిరథుండు జ్యేష్ఠసుతు నుర్వీనాథునిం జేయఁగా
మనమందెంచెను పట్టభద్రుఁ డగుసుమ్మా రాముఁ డెల్లుండి, స
న్మునివర్యుల్ చనుదెంచినారు ఘనసమ్మోదంబు మీఱంగ, గా
రణముల్ గంటివె యీపురీవరమిటుల్ రాజిల్ల రామామణీ.

మంథ—ఏమి శ్రీరామచంద్రునకెల్లుండి పట్టాభిషేకమహోత్సవమా. వహ్వా ! సమయము దొరకినది. కానిక శ్రీరాముం డొకసారి నన్నుఁ బరాభవించెను. ఆయాక్రోశము తీర్చుకొనుటకు సమయమే దొరకలేదు. ఇప్పు డెట్లయిన రామునట్టా

భిషేకంబునకు భంగము గల్గించవలెను. అందుల కేమిసేయుదు. (ఆలోచించి) ఆలోచింపనేల? కైకయొద్ద మాటుమాయలం బన్ని యెట్లయినను భర్తను వశము జేసికొని భరతునకు బట్టంబుగట్టించునట్లు చేసెద. (మరల నాలోచించి) అయ్యయ్యో! సద్గుణగరిష్ఠుండయిన శ్రీరాముని కెగ్గుదలంచుచుంటినే. దీనివలన నే నందులాభమేమి? అట్లుగాదు. రాముం డరణ్యావాసముసల్ప జనుననియు దానవం జేసి దానవసంహారము జరిగి భూభారంబు దగ్గుననియు, మాతాత నాతోఁ జెప్పినాఁడు. కావున నే నిప్పుడు కైకంజేరి వెనుక శంబరాసురయుద్ధంబున దశరథుండు కైకకొసంగిన వరద్వయంబును గోరుమని చెప్పి యందు రాముని నరణ్యావాసంబునకుఁ బంపుటకును, భరతుని రాజ్యాభిషిక్తునిజేయుటకును వేఁడుమని చెప్పెద. అట్లుగాని దానవసంహారము జరుగదు. ఇంక నేను కైకంజేరెద. (నడచుచున్నది)

కైక—(ప్రవేశించి) ఏమి! మందరా! ఇంతరాత్రివేళ నరుదెంచితివి. మరేమియు తొందరలేదుకదా.

మంద—ఉదయంబునుండియు నిన్నుఁ జూడకుండుటచేత నామనం బెట్లోయున్నది. దానంజేసి యిప్పుడరుదెంచితిని గాని తొందర యేమియు లేదు.

కైక—ఏమికారణంబో కాని మొగంబు చిన్నబోయియున్నది.

మంద—దానికేమిగాని అమ్మా నీవీసంగతి వింటివా!

కైక—ఏసంగతి?

మంద—శ్రీరామపట్టాభిషేకమహోత్సవము సంగతి.

కైక—(సంతోషముతో) ఏమేమి! శ్రీరామపట్టాభిషేకమా! ఎప్పుడు?

మంద—ఎల్లుండి

కైక—మందరా! ఎట్టిసంతోషవార్త తెలిపితివి! నన్నానందవారాశిలో ముంచితివి. ఈసంతోషవార్త దెలిపినందుకు నిన్ను మెచ్చి యీవజ్రాలహారం బిచ్చుచుంటి. గైకొనుము. (గళంబున నున్న హారంబు మందరకిచ్చుచున్నది.)

మంద—(హారమును బారవైచి) ఆహా! నీకిది సంతోషసమయముకాఁబోలు. నీకు విపత్తు తటస్థించినదను సంగతి నీకుఁ దెలియకున్నది. ఇదియా నీతెలివి! ఇన్నిదినంబులనుండియు నీవు మహాజ్ఞానవంతురాలవని తలపోయుచుంటినిగాని యిట్లున్నదను దలంచనేలేదు. సవతిబిడ్డఁడు రాజగుచుండగా సంతోషించుచుంటివా! రాజ్యంబు నలువురన్నదమ్ములకును సమ్మడిసొమ్మగుటచేత రామునివలన భరతునకు ప్రాణభయముండదును. లక్ష్మణుం డెప్పుడును రామునివిడనాడక సేవించుచుండునట్లు

శత్రుఘ్నుండును భరతుని సేవించుచుండును. నీపుత్త్రుని దలంచుకొన్న నాకు దుఃఖము పొరలిపొరలి వచ్చుచున్నది. ఆకౌసల్య యెంతపుణ్యము చేసినదో కదా. తనసుతుండు రాజగునని మిక్కిలి మురియుచున్నది. రాముండు రాజైనచో కౌసల్యకిఁ గ్రింద నీవు దాసివలెఁ జరింపవలసి వచ్చును. భరతుండు సేవకునివలె నుండును. కావున దీనికి తగినట్టి తెరువు నాలోచించుకొనుము.

కైక — మందరా! నీ వెంతయుఁ బొరఁబడితివి. ఆరఘురాముని గుణంబులు నీ వింతయుఁ గనుంగొనలేకపోతివి.

తే॥ గీ॥ జ్యేష్ఠసుతుఁడౌను పెంచఁగా • శిష్టగుణుఁడు
తమ్ములందఱి నొకతీరు • దయదలిర్చి
సంతసమ్మునఁ జూచెడి • సత్త్వగుణుఁడు
రాముఁ డేలఁగాఁ దగఁడొకో • రాజ్యరమను.

చ॥ భరతునికంటె నెక్కుడుగ • భక్తినిబూని చరించు జానకీ
వరుఁడు తలంప నాయెడల • భవ్యగుణాకరుఁ డాతఁడెన్నఁగా
ధరణిని నేలఁగాఁదగఁడె • తమ్ములు నాతనిఁగొల్వఁజెల్లదే
భరతుఁడు నాతఁడుం మదిని • భావనసేయఁగ నాకునొక్కటే.

మ॥ పరనారీ విముఖాంతరంగమున కా • ప్రహ్లాదుఁడేయుంచు వే
దరహస్యార్థసమస్తశాస్త్రపరిశో•ధాసక్తకౌతూహల
స్ఫురమేధానిధి కాబృహస్పతియె యుం•చుం బోల్తు రిద్ధాత్రి స
త్పురుషుల్ శ్రీరఘురామునద్గుణుని సం•తోషాత్మునిం మందరా.

క॥ ఆడఁడసత్యము నెప్పుడు
వీడఁడు శరణన్నవారి • బృథ్వీస్థలిలోఁ
గూడఁడు పరసతులనెప్పుడు
చేడెరొ శ్రీరామునన్న • శేషునితరమే.

కడుబాల్యంబునందే విశ్వామిత్త్రుని యాగంబు రక్షించి యహల్యాశాపంబు వాపి, శివధనుర్భంగంబు గావించి, జనకజను వివాహమాడిన ధీరపురుషుఁడు. తనతల్లియగు

కౌసల్యకంటె నన్నెక్కుడు ప్రేమతోఁ జూచు ధర్మమూర్తి. అట్టి రామచంద్రుఁడు పట్టాభిషిక్తుఁడగుచుండ సంతోషింపవలదా!

ఉ. ఆరఘురామమూర్తి నిఖిలావనినాథులు మోదమంద, నీ
ధారుణికెల్ల నాథుఁడయి ♦ ధర్మము తప్పక యేలుగాదె భూ
మీరమణుల్ నిరంతరము ♦ మేదురభక్తిని గొల్చుచుండ, నిం
పారఁ బ్రజాళిచిత్తముల ♦ నంచితసంతసమొంద మంథరా.

మంద—కైకా! ఎంతటిమూర్ఖురాలవైతివి! చాలుఁ జాలు. ఇంక నాప్రశంస గట్టిపెట్టుము. ఎవరికైనను రాజ్యంబు ప్రాప్తించగనే వెంటనే గర్వంబలవడును. రాముఁడు రాజైనపిదప భరతుని వనవాసిగనో లేక పరలోకవాసిగనో చేయఁగలఁడు. లక్ష్మణుం డెప్పుడును రాముని సేవించుచుండుటచేత నాతనికిఁ గీడుసేయఁ దలపెట్టఁడు. నీపతి నీమాట కడుగుదాఁటఁడని గర్వించుచుంటివి కాన నెట్లయిన భరతునకు రాజ్యాభిషేక మొనరించునట్లు సేయుట తగినకార్యము. ఇదినీకును, నీబంధుజనంబులకును, నాకును నానందము.

కైక—(ఆలోచించి) మందరా! నీవు చెప్పినమాట నిజమేసుమీ. ఇదంతయుఁ దెల్పినదానవు రాముని రాజ్యపదహీనునిగాఁ జేయుటకును, భరతుని రాజుగా నొనరించుటకును, దగిన యుపాయంబుగూడ నీవే వచింపుము.

మంద—అమ్మా! నీవు నావలన నెఱుంగఁదలంచి యడుగుచుంటివిగాని నీకుమాత్రము తెలియదా. అయినను నావలన వినుటకు నభిలషించుచుంటివిగానఁ దెల్పెదను. మున్ను శంబరాసురయుద్ధంబున నీనాథునకు సహాయంబొనరించినప్పు డాయన మెచ్చి నీకు రెండువరంబు లిచ్చియున్నాఁడు. అవి నీవింతవఱకును గైకొనియుండలేదు. ఆవరంబు లిప్పుడు గోరుము. మొదటివరంబు రాముని నరణ్యంబులయందుఁ బదునాల్గువత్సరంబులు నివసింపఁబంపుటయు రెండవది భరతుని రాజుగాఁ జేయునట్లుగను గోరుము. రాజు నీయందు మిగుల ప్రేమగలవాఁడగుటచే నిందుకు దప్పక సమ్మతించును. ఇందుకు సందేహింపకుము. రాజువచ్చువేళయైనది. ఆయనవచ్చుసరికి గడుకోపముమాత్రము సూచించి పిదప మాటలసందడి నీవరంబులు గోరుము.

కైక—మందరా! నీతెలివితేటలకు మెచ్చితి. నీవంటి ప్రాణసఖిని నే నెచ్చటను గనుగొనలేదు. చెలీ! జాగేటికి! రాజు వచ్చువేళయైనది. నే నిదే కోపగృహంబు జొచ్చెద. రాజు నావరంబులను దప్పక దీర్చునని నమ్మకమున్నది. లేదేని

సాధ్యమైనను నిన్నెట్లో బ్రోచెదను. నీవే మా కెడఁబ్రోవఁగాక. రాముని రేపే యు వరాజ్యపట్టాభిషిక్తుని జేసెద. రాజా! నిన్ను భాషించెదనో వాయువకుండి నీవే పరీక్షింపుము.

మంద—మంచిది. (నిష్క్రమించుచున్నది)

[కైక భూషణంబులదీసివేసి యొకమూల ముసుఁగుదాల్చి పండియుండును]

[దశరథుఁడు ప్రవేశించుచున్నాఁడు]

దశ—(నలుదిక్కులు బరికించి)

తే॥ గీ॥ నన్నుఁ జూచినయంతనే ♦ వన్నెమీఱ
నెదురుగా వేగ నరుదెంచు ♦ ముదముతోడ
నిపుడు రాదేమి భావింప ♦ నేమికతము
రమ్యగుణగాత్రి కేకయ ♦ రాజపుత్రి॥

ఏమిచెపుమా! మందిరంబంతయుఁ జిన్నవోయియున్నది. దాసీజనంబైనను గనుపించుట లేదు. కైక నన్నాదరించుట కెవ్వలనైన దాఁగియున్నదని తలంచెద. (నలుదిక్కులు బరికించి యొకమూల కైకం గాంచి) ఏమిది భూషణంబుల నన్నియుఁ దీసివేసి యీమూల ముసుఁగుదాల్చి శయనించుచున్నది. ఈమకు నాకేమి? శరీర మిట్లు గాసిల్లఁ జేయుట కేమి కారణమో కదా! ఇప్పుడు నే నీమెంజేరి యీమె కోపకారణ మారసెదఁగాక. (కైకంజేరి)

మత్తకోకిలవృత్తములు.

దశ—కోపమేటికి బూనినావిటు ♦ కోమలాంగిరొ తెల్పుమా
కైక—కోపమేటికి నేరెప్పైనను ♦ క్రోధమొందుకు భూధవా
దశ—ఓపడంతిరొ భూషణంబుల ♦ నొల్చివేసితి వేటికే
కైక—భూపురందర యేటికీ ♦ శ్రమమొందఁ జేరితి విచ్చటన్
దశ—గాసిఁజెందఁగనేల యిట్టులు ♦ కారణంబిక తెల్పుమా

(అని. లేవదీయ నెంచును.)

కైక—ఆశజెందకు నన్ను నిట్లుగ ♦ నాత్మలోపల నింకెట్లన్

దశ—వాసియూయిటు జెప్పనేమట ♦ భామిని వచియింపుమా

దోసమేమి యొనర్చియుంటినొ ♦ తొయ్యలీ మదివోచదే.

కైక—తే॥ గీ॥ చాలకష్టంబు బడితివి ♦ చాలుజాలు

కోసలేశ్వరుపుత్రిక ♦ కొంపజేరి

నెంచుమిం కిటనైనను ♦ నింతవరకె

యున్నయందుకె శ్రీమాయయ్యొ ♦ నుర్వికేడ॥

దశ—

ఉ॥ నేరము నేమొనర్చితిని ♦ నీరజనేత్రికొ నీదుపట్ల, నీ

తీరున బల్కుదేటికి మదిన్ గనుం గోపముబూననేటికిన్

సారమతిన్ ననుంగనుము ♦ చల్లనిమోమున జూడుమింక, నీ

వే రహిం గోపగించినను ♦ నీకేడు తాళంగలండె చెప్పుమీ.

కైక—మీటకుట్టమాటద్యలు నాయొద్దసాగవు.

ఉ॥ ప్రేమగలాడవంచును వివేకగుణుండవటంచు మిమ్ములన్

నామదియందునెంచితి సనారతముం మోదమార ; నిప్పుడున్

నీమదియంతయుం దెలిసె ♦ నిక్కముదాపగ నేల చెప్పెదన్

భూమిని మాయకాడు నిను ♦ బోలెడివానిని జూడనెచ్చటన్.

దశ—రమణీ! నేనేమి నీపట్ల నేరమొనరించితిని. కౌసల్యాసుమిత్రలకన్న నీయందు బేరిమాప్పదుండనై యుంటినన్న సంగతి నీకు దెలిసియుండియు నాపై నేల కోపించెదవు ? ప్రేయసీ ! నామునం బారయుట కిట్లనుమంటివో, లేక నాయం దేమైన దోషంబు గలుగుట చేత నే ఇట్లనుచుంటవో యెరయకుంటి.

తే॥ గీ॥ తప్పులుండిననాయెడ ♦ దయనుబూని

సంతసంబుననైరించి ♦ సరగనన్ను

బ్రోచిపాలింపు మిప్పుడు ♦ పొలతిమిన్న

యెందుకీ వృథాకోపంబు ♦ డెందమందు.

కైక — అసత్యమునకుఁ బాల్పడుచున్న మీ మొగంబు జూడనొల్ల. రవివంశజులు నిరంతర సత్యవాక్పరిపాలకులని ప్రసిద్ధిగదా కాని యది మీవట్ల నున్న.

దశ — ఆ ! ఏమంటివి !

మ॥ ఘనసామ్రాజ్యరమావిలాసవతి నన్ • గాదంచుఁదాఁబోయినన్
దనయుల్ బాములు పెక్కు జెందినను నా•తన్వంగులుం బాసినన్
పెనుబాముల్ బడనుండినన్ వినుమ యు•ర్విం బ్రాణముం బోయినన్
అనృతంబాడదు నాదుజిహ్వ గనుమీ • యబ్జాతపత్రేక్షణా.

రాజ్యంబెల్ల ధర్మశాస్త్రప్రసిద్ధిం బాలింపుము దీనరక్షణపరాయణత్వము కలిగి నిరంతరము సత్యంబే పలుకుదుమని కంకణము ధరించి యున్నన న్నీరీతిని నీవు బల్కఁదగునా.

కైక — ఆనాఁడు శంబరాసురయుద్ధంబున మీకు నేను తోడ్పడినప్పుడు నాకు రెండు వరంబు లిచ్చియున్నారు. అవి మీకు జ్ఞాపకమున్నవా ? లేక వరంబుల నీయలే దందురా ?

దశ — నేనెప్పుడైనను నసత్యమాడితినా. నీకు వరంబు లిచ్చియేయుంటిని.

కైక — అవి నాకీల యింతవఱకును జెల్లించియుండలేదు?

దశ — నీ వెప్పుడైనను నడిగియుంటివా?

కైక — నాకు జ్ఞప్తి లేకయున్నచో మీరును జ్ఞప్తి సేయవలయునా ?

దశ — కాంతామణీ ! మఱచిపోతిని. ఇంతమాత్రంబున కీపలుకవలయునా !

కైక — పోనిండు దానికేమిగాని యిప్పుడు దయచేతురా ?

దశ — నీకట్టిసందేహ మేలకలుగవలెను. ఈదశరథుండు మిన్ను మీఁదబడినను నసత్యమునకుఁ బాలుగాడని నీవెఱుంగవా ?

కైక — మీ రాలోచించుకొని చెప్పుడు. నే వరంబు లడిగినపిమ్మట నన్ను దూషించినచోఁ బ్రయోజనము లేదు.

దశ — (తనలో) ఏమిది ; ఈనారీమణి యిట్లు పలుకుచున్నది. అలుకఁబూని యెట్టివరంబుల నిమ్మని కోరునో కదా !

తే॥ గీ॥ కోసలేశ్వరుపుత్రిని • దాసిగాఁగఁ
జేయుమంచునుగోరునో • శిష్టజనులఁ
బట్టి శిక్షింపఁగోరునో • మనమునందుఁ
దోఁచదెబ్భంగి వేఁడునో • తోయజాక్షి.

ఏమికోరినను నీయక తప్పదుగదా. (ప్రకాశముగా) సఖీ! నీవు సందియంబందనేల? నీవరంబుల నీవు కోరుకొనవచ్చును.

కైక—కోరవచ్చునా?

దశ—నిరాటంకముగా.

కైక—అట్లయినచో మొదటివరంబు శ్రీరామచంద్రుని వనంబులయందుఁ బదునాల్గేండ్లుండఁబంపుటయు, రెండవది భరతుని నిఖిలభూచక్రంబునకును రాజుగాఁజేయుటయు, నీరెండువరంబులును ననుగ్రహించి సత్యవాక్పరిపాలకులుగండు.

దశ—హా! రామా! రామా! (అని మూర్ఛిల్లుచున్నాఁడు)

కైక—ఆహా! ఈమహారాజు రాముని వనవాసంబును గూర్చి యడుగగనే మూర్ఛిల్లినాడే. ఏమైననుసరే. నాకోరిక నేను దీర్చుకొనవలెనుగదా.

దశ—(మూర్ఛదెలిసి రామునుద్దేశించి)

ఉ॥ హా! రవివంశభూషణ గుణాకర! హా జితచంద్రకీర్తి వి
స్ఫారితపుణ్యఫలంబ సముదారగుణోదయ; సాధుదీనమం
దార! మదీయమూలధనమా! రఘురామ ధరాత్మజాధవా
ఘోరవనంబునుండఁగను ♦ కోమలి పంపునఁ బోయెదే కటా.

(కైకను విలోకించి)

శా॥ హా కైకా! సుగుణాలరాసివని నే ♦ నాత్మన్ సదా యెంచియే
యీకౌసల్యసుమిత్రలం దలప కత్యంతానురాగుండనై
నీకున్ మేలొనగూర్చు నట్టియెడలన్ ♦ వీక్షింపకొక్కింత, నా
కాకుత్స్థున్ వనికంప నిట్టులమగంగాఁ జెల్లునే కాంతరో.

కైక—నాథా! మీరిట్లందురని మొదట తెలిసియుండియే కదా ముందు మిమ్మాలోచించుకొనుమని చెప్పితిని. నావలన నేమియు లోపంబులేదు. మీరు నన్నేమియు ననవలదు.

దశ—

చ॥ భరతునికన్న నిన్నుపుడు ♦ భక్తిమెయిన్ భజియించువాఁడు స
చ్చరితుఁడు తమ్ములందఱిని ♦ జక్కగ సత్కృపఁజూచువాఁడు భా

సురనుగుణుండు సంతతము • సూనృతమే వచియించువాఁడు నా
వరసుతుఁ డట్టిరాముని క•పాయము దెచ్చుట జెల్లునే సతీ.

రమణీ! కైకయరాజపుత్రి!

తే॥ గీ॥ ఎన్నఁడైన నను గాంచి నీ•కింతయైన
నెగ్గుసేయంగఁ దలపెట్టి • యెఱుఁగఁ డతఁడు
కట్ట! యట్టినా సుతుని ను•గ్రాటవులకుఁ
బంపుమంచును గోరెదే • పడఁతిమిన్న.

తే॥ గీ॥ ముగుద యేల వృథాచల•మున్ వహించి
యిట్లు గోరుట గోరుమిం•కెద్దియైన
బ్రాణమిమ్మన్న నిచ్చెదఁ • బంపఁజాల
రాఘవేంద్రు మత్సుతుని ను•గ్రాటవులకు.

ఇట్టివరంబులుం గోరుట నీ కానందమా! ఇది యేమైన మహోత్సవమా! జనవినుతి బడసెడి మహాత్కార్యమా! అయ్యయ్యో! ఇట్టి వరంబులు గోరుటకు నీకు నోరెటులాడె.

కైక — ప్రాణేశ్వరా! మిగిలిన దేమియును లేదు. వరంబులిచ్చుట మానివేయుఁడు. అట్లయినచో రాముని వనవాసంబునకుఁ బంపనవసరము లేదు. భరతుని రాజుగాఁ జేయనక్కరలేదు.

దశ — ఏమీ! నన్నసత్యాలాపదోషంబునకుఁ బాల్పడుమందువా! ఇదియా నీవేయు సదుపదేశంబు.

కైక — అట్లు గాకున్నచో నా వరంబులఁ జెల్లింపుడు.

దశ — తరుణీ! నా ప్రార్థన మాలకింపుము.

ఉ॥ అరఘురాము బాసి తృటి•యైన భరింపఁగఁజాలఁ బ్రాణముల్
హారమణీ! కృపం గను; త్వ•దాత్మజునే ధరనేలనిత్తుఁ గా
నీ; రఘురామచంద్రుని వ•నిన్ వసియింపఁగఁ బంపఁజాల శం
పారుచిరాంగి సీత యెడ•బాయునె నాథు నిమేషకాలమున్.

శ్రీరామ ప్రవాసము.

ద్వితీయాంకము.

[కైకమందిరము—దశరథుఁడు మూర్ఛిల్లియుండును రామ లక్ష్మణ సీతలు ప్రవేశించుచున్నారు]

రాము—తమ్ముఁడా! లక్ష్మణా! శ్రీకైకమ్మగారి యాశీర్వచనం బందిపోఁదలంచి వచ్చితిమిగదా! ఏమిది! మందిరంబంతయు వెలవెలఁబోవుచున్నది. మనరాక నమ్మగారికిఁ దెలుపుటకుఁ బరిచారికాజనం బెవ్వరును గనుపింపకుండిరే. కానిమ్ము. మనమే లోపలికేగుదము. (అని యించుక నడచి మూర్ఛిల్లియున్న దశరథునివీక్షించి) అరుగో నాయనగారచ్చట నిద్రించుచున్నట్లున్నారు. అల్లదే యాప్రక్కన నమ్మగారుకూడ నిలచియున్నారు. కాని తండ్రిగారి మొగంబుమాత్రము విన్నబోయినట్లున్నది. ఇందుకుఁ గారణంబు తల్లినడుగుదము. (కైకం జేరి)

తే॥ గీ॥ ప్రొద్దుపోయెను నెంతయో ♦ భూధవుండు
నిదురలేవంగలేదేమి ♦ నేఁడు; దేహ
మందు సౌఖ్యంబుగనునె కా ♦ యమ్మఁ జెపుము
కారణంబేమియిట్లుండఁ ♦ గరుణబూని.

శా॥ నన్నుంజూచినతోడనే కరుణతో ♦ నారాఘవగ్రామణీ
యన్నా మత్సుత వచ్చితే యనుచు న♦త్యంతప్రమోదమ్ముతోఁ
జెన్నారంజను దెంచి; మ్రొక్కఁగను నా♦శీర్వాదమిచ్చుంగదా
మన్నింపేటికిలేవ డింతవఱ క♦మ్మా చెప్పుమీ మ్రొక్కెదన్.

(కైకకు మ్రొక్కుచున్నాఁడు)

కైక — కుమారా! రాఘవా! మీతండ్రిగారు సుఖంబుగనే యున్నవారు. ఏకారణంబు చేతనో కాని నిదురనుండి యింకను లేవలేదు.

రాము — (తండ్రిని సమీపించి) అమ్మా! నీవు చెప్పుటకు సందేహించి యట్లనుచుంటివి గాని చూడుము.

తే॥ గీ॥ కనుల బాష్పజలంబులు • గాల్వగట్టఁ
గా ఉమ్మందేను చూడుమిా • కారణంబు
జెప్పనందాక గడుపులోఁ • జేయివెట్టి
కలఁచినట్లుండె జెప్పుమిా • కరుణఁబూని.

తల్లీ! మాజనకునకుఁగోపము వచ్చెడు కార్యము మే మెవ్వరమును జేసియుండలేదుకదా. నాయందేమియు నాయనకాగ్రహంబు లేదుకదా.

కైక — నాయనా! రామభద్రా! నీపితృభక్తి నెవ్వరెఱుంగరు. నీవేమియు నాయనకు ట్ల వ్యతిరిక్తమయిన కార్యము సేయలేదు. ఆయన నీపై నాగ్రహము చెందియుండ నులేదు.

రాము — అమ్మా! అట్లయినచో నేను గడుధన్యుండనే. కాని యిట్లు చింతనొందుచు నిద్రజెందియుండుటకుఁ గారణమేమి?

కైక — వారట్లుండుటకుఁ గారణంబును నీతోఁ జెప్పలేక యట్లుపరుండియున్నారు.

రాము — చెప్పఁదగినదేని నాయందు దయఁబూని నీవా కారణంబును జెప్పి నా సంతాపము బాపరాదా!

కైక — పుత్రకా! ఆకారణంబు నీకు మరింత సంతాపంబును గలుగఁజేయునదే కాని సంతాపము బాపునదికాదు.

రాము — అమ్మా! అదియెట్టిదో సెలవీయుము.

కైక — నాయనా! రామభద్రా! మున్ను శంబరాసుర యుద్ధంబున మీతండ్రిగారికి నే సహాయపడినప్పుడు నాకు రెండువరంబు లిచ్చియున్నారు. అవి నేనిప్పుడిమ్మని కోరితిని. అందులకు సత్యవాక్యపరిపాలకుండగు భవజ్జనకుండు సమ్మతించె. అందు మొదటివరంబు భరతుని రాజుగా జేయుటయు, రెండవది నిన్నుఁ బదునాల్గువత్సరము లరణ్యంబున వసింపఁబంపుటయు. ఆకారణంబున నీతండ్రిగారు వనంబులకుఁ బొమ్మని నీకుఁ జెప్పఁజాలక యిట్లు మూర్ఛిల్లియున్నారు.

రాము — (నవ్వి) ఇదియా మాతండ్రికి సంతాపకారణము.

ఉ॥ నీకువరంబు లీయ నవ ♦ నీశుఁడు వాటినినీవుగోరుటల్
పాత్రికటరీతియౌనుగద ♦ భావమునం దలపోసిచూడఁగా
నాకును జెల్లుగాదొకో ఘ♦నంబుగమీఁదగునానతిన్ గొనన్
వే కరుణింపుమింక నట ♦ నీస్థలి జేరెదఁ గోర్కెఁ దీరఁగన్.

అమ్మా! ఇందు దండ్రి సంతాపమందవలసినయవసరం బేమియు లేదు. ఆయన నీకు వరం బులిచ్చిరి. నీవు కోరితివి త్వదభీష్టంబుదీర్చుటయు, దండ్రి సత్యంబుగాపాడుట యును నాకు విధియైయున్నది. తల్లీ! ఇది యేల నాకు సంతాపమంటివి. మీ యభీష్టంబుదీర్చుట నాకు సంతాపమా. ఎంతమాటపలికితివి. త్వదాజ్ఞమాలిపైఁ దాల్చి యరణ్యంబులఁ బదునాల్గువత్సరంబులును సుఖంబుగ జరించివచ్చెద. భర తుండు నిఖిలభూచక్రంబునకును బట్టాభిషిక్తుఁడగును. ఇందుకు నీవుగాని తం డ్రిగారుగాని సందియంబంద నవసరము లేదు.

కైక — లోకంబునఁ బుత్రులందఱును బుత్రులు గారు. నీవేపుత్రుండవు.

రాము — తల్లీ! జననీజనకుల యభీష్టంబుదీర్పనిపుత్రులజన్మ మెందుకు?

లక్ష్మ — (కోపముతో) అన్నయ్యా! ఆమె చెప్పుటకును నీవువినుటకును సరిపోయినది. ఇంక నేమివినవలయును. సంగతియంతయుఁ దెలిసినదికదా!

చ॥ తనసుతు రాజు జేయుటకు ♦ ధారుణినాథువరంబులిమ్మనన్
మనమున నెంచుకైన నను ♦ మానముబూనక నీయఁ జెల్లునే
వనితయు నిట్లు నిన్ను వన♦వాసము సేయఁగఁ బంపనెంచుటల్
గనఁగ ననూయ కాదె యిది ♦ కాంచుము చిత్తమునన్ రఘూత్తమా.

కైక కోరినను నిట్టివరంబులా కోరుట. రాజు తనమాటవినునుగదా యని నీకు నపకారముసే యనెంచుట పాడియా? దీనివలన నామెవడయు లాభమేమి? అవును లాభము లేకేమి? తనసుతుఁడు రాజ్యమేలునను సంతోషము చాలదా. ఒకవేళ భరతుఁడు రాజైన నగుఁగాక నిన్నువనంబులకుఁ బంపుమని కోరనేల. ఇదియుంగాక యెప్పుడో శంబరాసురయుద్ధంబునం దండ్రిగారి కామె తోడ్పడినదఁట. ఈమెప్ర తాపంబున కీయన మెచ్చి రెండువరంబులిచ్చినాడఁట. ఆవరంబుల సంగతి యీ యనకును నామెకును గాక మఱెవ్వరికిఁ దెలియదు. ఇట్టివరంబులకు, రాజును న్యాయాన్యాయములఁ జూడకుండనే సమ్మతించెను, భళిరా! ఏమిచక్కగను న్నది.

రామ—తమ్ముఁడా! నీకిదియేమి వెఱ్ఱి. ఎవ్వరిపై నాగ్రహించెదవు. తండ్రిగారు వరంబులిచ్చిరి. అమ్మగారు గోరిరి. తండ్రిగారి సత్యంబుగాపాడుట నాకు విధికదా! ఎందుకిట్టి పలుకు బలికెదవు?

లక్ష్మ—(కోపముతో) నిన్నటిదినంబున సకలరాజన్యసమక్షంబున నిన్ను బట్టభద్రుని గాఁజేసెదనని పలికి యిప్పుడీరీతిఁ బలుకవచ్చునా. మీకు సమ్మతమేమో కాని నాకున్మాత్రము కాదు.

మ॥ భరతుండెవ్వఁడు కైకయెవ్వతె మహీ • భాగంబు బాలింపఁ బం
క్తిరథుం డెవ్వఁడు నీకు నిచ్చుటకు న • ర్హుండుగాఁడు చిత్తంబునన్
సారిదిన్ దద్వ్యతిరేకులౌ కుమతులన్ • సాక్కించి నే వేగమే
ధరణీశాగ్రణిఁగాఁగఁ జేసెదనిన్ • దథ్యంబుగా సోదరా.

(అని దశరథునిమీఁదికిబోవుచుండగా రాముఁడు వారించి)

రామ—అనుజా! నీకుఁబిచ్చిపట్టెనదా? గ్రహంబేమైన సోఁకెనదా. గురుజనతిరస్కారంబుగూడదను ధర్మశాస్త్రము నీకుఁదెలియదా.

మ॥ అగుఁగాక సతి నీకుఁ దల్లి మరి యు • ద్యత్కీర్తి తేజుండితం
డగుఁగా దేజనకుండు వీరియెడ నా • గ్రహం బెల్లునే నీకిటుల్
పగసాధింపఁగ నెంచఁ జిత్తమున ద • ర్పంబిప్డు చూపింతువే
నగరే లోకులు నీదుచర్యలకునున్ • నామాటలాలింపుమీ.

తే॥ గీ॥ పరమదుర్మార్గుఁడీతఁడు • భవ్యగుణుల
దల్లిదండ్రులఁ జంపంగఁ • దలఁచెననుచు
సకలజనులాడు నిందవా • క్యములకీవు
పాలుగానెంచియుంటివే • భావమందు.

ఇంక నీగురుజనతిరస్కారంబు చాలించి శాంతిఁజెందియూరకుండుము.

లక్ష్మ—తే॥ గీ॥ భవ్యయాజ్ఞను నీవీయ • మాటఁదాల్చి
యూరకుండవలసెఁగాక • యూరకున్న

యలఘుకోపిష్ఠియాతఁడ ♦ న్యాయమైన
కార్యమీరీతి నిప్పుడు ♦ కనులఁజూచి.

దశ—(మూర్ఛదెలిసి)

మ॥ అవివేకుండ నసత్యవాదిని మహా♦యజ్ఞానుఁడన్ పాపసం
భవుఁడన్ మోహవశుండ నీచుఁడను దు♦ర్భావుండ దుర్మార్గుఁడన్
రవివంశంబును బాడుసేయుటకునై ♦ ప్రావిర్భవంబొందితిన్
భవుకప్రీతిని నన్నుఁజంపుము వెసన్ ♦ భావింపకన్ లక్ష్మణా.

రాము—(తండ్రి నిబట్టుకొని)

మ॥ జనకా యేటికి నిట్టిసాహసము నీ♦సౌమిత్రి కోపంబుచే
నని నేవోపలుభాష లందులకు నీ♦వత్యంతచింతంబడన్
జనునేయిట్టులు సైపుమయ్య యతనిన్ ♦ జ్ఞానంబులేకుంటచే
ననెనిరీతిని లేనిచో ననునె నీ♦వాత్మన్ విలోకింపుమా.

లక్ష్మ—(దశరథునిజేరి పాదంబులపైఁబడి)

శా॥ ఈవిశ్వంభరకున్ మహేశ్వరునిగా ♦ నీరాఘవగ్రామణిన్
నీవెల్లుండియొనర్పువాఁడనని మా♦నీంద్రుల్ వినఁజెప్పి యా
హా! వాసంబునుసేయ రాము వనికే ♦ పంపించుమీయంచు నే
నేవేవో పలుభాష లాడితిని దం♦డ్రీ నన్నుసైరింపవే.

తే॥ గీ॥ తెలియకీరీతివాడితి ♦ బలువిధముల
నన్నగోపింపఁగానాత్మ ♦ యందశాంతి
తండ్రి! సైరించిరక్షింపు ♦ దయదలిర్ప
మ్రొక్కుచుంటిని మఱియింత♦మ్రొక్కుచుంటి.

దశ—లక్ష్మణా! నీయందొక్కింతయుఁ లోపంబులేదు. లోపంబంతయునాయదియే. ఇ
ట్టిపాపాత్ముని, జడమతిని, పాతకుని, కామాంధుని కథించినను, పాపంబుకంథ

వింటివా నీవింకసంశయించక శీఘ్రంబుగ నీఖడ్గంబున నాతలఁద్రెవ్వనేసి పుణ్యముఁగట్టికొమ్ము.

లక్ష్మ — తండ్రీ ! నేనెంతపాపినా !

రాము — జనకా ! మీరింకమనంబున విచారంబుదక్కుఁడు. సత్యంబును గైకమ్మగారివలన వినియుంటిని. తమసత్యంబు గాపాడుట నాకు విధియై యున్నది,

ఉ॥ కాన ద్వాదశాబ్దములను • కాననమందు వసింపఁబోయెదన్
మానసమందుఁజింతిలుట • భావ్యముగా దిఁక ముద్దుతమ్మునిన్
మానుగ రాజుఁ జేయుము సమంచితలీలల దల్లికోరికల్
బూనియొనర్ప నెంచుటది పో • ఘనభాగ్యమునాకు నెంచఁగన్.

దశ — నాయనా ! రాఘవా ! ఈదుర్మార్గురాలిని బెండ్లియాడుటంజేసి నాకిట్టిదురవస్థ సంభవించెనురా !

తే॥ గీ॥ నిన్ను వనికంపుమంచును • నీరజాక్షి
కోరఁగావిని చిత్తంబు • కొమరుఁడ ! పగుల
కుండె వేవ్రక్కలౌచును • కుతలమందు
రాయికాఁబోలు నియ్యది • రాఘవేంద్ర.

(కైకం జూచి) ఓసీ ! దుర్మతీ ! ఇట్టికోరిక గోరి యింకను నీవు నాయెదుట నిల్చియుంటివా. సమస్తసద్గుణాఢ్యుండగు శ్రీరామచంద్రునికెగ్గుదలంచుచున్న నీముఖంబు జూడరాదు. దూరముగా నుండుము.

ఉ॥ నేరమొకింతలేని రమణీమణి తల్లిని దూరనేటికిన్
సారమతిన్ ననుంగనుము • సత్యమునిల్పుకొనంగనెంచు మిం
పారఁగ ఘోరకాననములందు వసింపఁగఁబోయివత్తు ధా
త్రీరమణిల్ల నేలునిఁక • శ్రీకరుఁడా భరతుండు ప్రీతితోన్.

దశ — తండ్రీ ! రఘునందనా ! జ్యేష్ఠసుతుండవు నీవుండఁగా భరతుండా రాజగుట. ఎంతకష్టమెంతకష్టము. ఛీ ! (లక్ష్మణుం జూచి)

మ॥ వరపుత్రుల్ రఘురాము ఘోరవనికిం • బంపించి యాపైని న
ద్భరతుల్ రాజును జేయుగా నడిగె నీ•భామామణిం గూల్చెదన్
సరగన్ దెమ్ము మదాజ్ఞపై ననిపుడే • శాతాసినిన్ లక్ష్మణా

(అని కైకమీఁదికిఁబోవుచుండఁగా రాముఁడడ్డగించి

రాము—ధరణీశుండవు ధర్మవంతుఁడ విదే•ధర్మంబొ యోచింపుమా.

తండ్రీ! ఎట్టిఘోరకార్యంబుసేయ నెంచితిరి? మాతల్లిగారిని వధించి పాపంబుగట్టికొనఁ దలంచితిరా!

తే॥ గీ కాంతఁజంప దశరథభూ•కాంతుఁడంచు
ఘోరనిందకుఁ బాల్పడఁ•గోర్కెఁబుట్టె
నా మనంబునఁ గాకున్న • నాదుతల్లి
నట్లువధియింప నెంచుట • కేమికతము.

దశ—అయ్యో! కుమారా! ఎవ్వరైన నిట్టివరంబులు గోరిరా! ఈచండాలికే యిట్టి కోర్కెబుట్టెను. లోకంబున ననతులు లేరా! సవతిసుతులు లేరా!

కైక—కుమారా! రాఘవా! నన్నుఁజంపుటకువచ్చు మీతండ్రిగారినడ్డు పెట్టితివేల? రానిమ్ము. నన్నుజంపి పుణ్యముగట్టుకొననిమ్ము. నేనుకడతేరినచో నీవు వనంబుల కేగనక్కరలేదు. భరతుని రాజుజేయనక్కరలేదు. ఇదంతయు నేల? వరంబులు చెల్లింపనవసరంబుండదుకదా. ఇంతకును నాయనకరుణించిన వరంబులు నేను గోరుటచేత నేకదా యాగ్రహమువచ్చినది. పోనిమ్ము. ఇంతశ్రమయేల. వరంబులు చెల్లింపకపోయినచో నెవ్వరేమందురు?

రాము—తల్లీ! నీవుకూడ నాయనవలెఁ దొందరజెందినచో నేమనఁగలవాఁడ. పుత్రమోహంబునంజేసి యట్లనెను గాని యిచ్చినవరంబులను ద్రిప్పువాఁడుకాఁడు. రవివంశంబునఁబుట్టినవారు ప్రాణంబులుబోవుపట్లైనను నసత్యమాడరని తెలియుము. అమ్మా! నీవుసందియంబందవలదు. తండ్రిగారి యానతింగైకొని భవదాజ్ఞ వశీనసై వనంబులయందుఁ బదునాల్గువత్సరంబులును జరింపనేగెదను.

దశ—నాయనా! వనంబులకేగ నిశ్చయించితివా!

చ॥ కొమరులు తేరు లేరనుచుఁ ♦ గొందలమందియు నెట్టులో భువిన్
బడసితిమిమ్ము నందనుఁడను ♦ భవ్యగుణాకర పెద్దవీవు ; హా
యడవుల వాసమున్ సలుప ♦ నంచితరీతిని నీవుపోయినన్
బుడమిని నాదుజీవములు ♦ పోవు తలంపఁగ రాఘవాగ్రిణీ.

తండ్రీ! నిలచినను, కూరుచున్నను, నిద్రించుచుండినను మేల్కొనియున్నను, నెవ్వరితో నైన సంభాషించుచుండినను, వాక్యంత నేయుచుండినను నీ నామస్మరణంబుదక్క నా మనంబున నితరంబుండదుగదా. అయ్యో! నీవు వనంబుల కేగినచో నే నెట్లు జీవంబులధరించియుండఁగలను. నన్నుఁగూడ నీవెంటఁగొనిపొమ్ము.

రాము — తండ్రీ! నీవు పుత్రమోహంబునంజేసి యిట్లు వక్కాణింపుచుంటివి. నాకు వనంబుల కేగుటకు ననుమతి యొసంగి సత్యవాక్పరిపాలకుండవుగమ్ము.

మ॥ నినురాజాగ్రణిగా నొనర్చి మదిలో ♦ నే హర్షముం బొందుదం
చును వీక్షించితిగాని యిట్టులగునంచున్ నేనెన్నఁటిన్ మదిన్
తనయా యేమనువాఁడ గ్రూరమతినై ♦ తన్వంగి నిన్నక్కటా
వనికిన్ బంపుమటంచుఁ గోరెనుగదా ♦ ప్రారబ్ధ మేమందురా.

కుమారా! అస్మదీయసత్యవాక్యంబు పరిపాలించుటకు నీవు వనంబులకరుగుదువు. నీవరిగినపిమ్మట నాప్రాణంబులు నిల్వవు. ఇదిసత్యము.

రాము — తండ్రీ! మహాజధైర్యశాలివగు నీవిట్లు చింతించుట పాడిగాదు. ఇంక నాకు వనంబులకేగ నాజ్ఞనిమ్ము.

సీత — (రాముని జూచి) మనోహరా! మీరు వనంబులకేగుటకు నిశ్చయించితిరా.

రాము — తండ్రియాజ్ఞ నవశ్యము దీర్పవలయును గదా. ఇందుకు సందియంబేమున్నది?

తే॥ గీ॥ అత్తలగు ముగ్గురకు నీవు ♦ హర్షమెసఁగ
సేవ సేయుచునుండుమీ ♦ చిగురుబోఁడి
వనములన్ బడునాగ్లేంప్లు ♦ వరుసగడపి
సత్వరంబుగ నే తెంతు ♦ చారుగాత్రి.

సీత — ఆహా! ఎట్టిమాట సెలవిచ్చితిరి. మీరువనవాసంబు సేయుచో నేనింటికడ సుఖంబుగా నుండంగలనా? అట్లెన్నఁటికిని దలఁపకుఁడు. తమరిచ్చ

టమున్న నేనునునచ్చల నేయుందును గాని మిమ్ముఁ బాసి యొక్క త్రుటికాలం బైన ను నుండు దానను గాను. కావున నన్ను గూడఁ దమ వెంటఁ దోడ్కొనిపొండు.

రాము—రమణీ ! ఎట్టికోరికఁ గోరితివి ?

సీ॥ వనవిహారము కాదు ♦ వారిజాక్షి రో చూడ
చండవనమయభూ♦సమితిగాని
ఆరూఢమధురవీ♦ణారవంబులుగావు
క్రూరజంతునిచయ ♦ ఘోషగాని
సరససంగీతమే ♦ జాడగలుగఁ బోదు
భయద రాక్షసలోక ♦ మయముగాని
కడు పాగభుజియింప ♦ గల్గవు భక్ష్యముల్
అమితమౌ కందమూ♦లములెగాని

తే॥ గీ॥ అకట సుకుమారదేహివై ♦ యలరునీవు
ఘోరవనవాసమును సేయఁ ♦ గోర్కెఁ బుట్టె
నందులకు నచ్చెరువుబుట్టె ♦ డెందమందు
చాలుఁ జాలును నీకోర్కె ♦ జలజనేత్రి.

సీత— నాధా ! ఎట్టిఘోరారణ్యవాసంబు నేయుచుండినను మీయండనుంటి నేని నాకది సౌఖ్యంబే. వేయేల ? మీరు నన్నుఁ గొనిపోవనిచో నాకు మరణమే శరణము.

రాము—అబలా ! అరణ్యవాసము సల్ప నీకుఁ గష్టమే మోయని యట్లంటినిగాని, నీ కట్టి కోరికయున్నచో నావెంటరమ్ము.

దశ—(కైకనుద్దేశించి)

ఉ॥ హా ! జగడాలమారి కయి ♦ కా ముదమందుచునున్న దాన వా
హా ! జనకావనీశ సుత ♦ యైతన రారుచు నాకుఁ గోడలై
పూజితసచ్చరిత్రియగు ♦ పా ల్పెనలారెడి సీతనిప్పుడీ
రాజితరూపు వెంటను న♦రణ్యములన్ జరియింపఁ బంపు దే.

(జానకింజూచి) అమ్మా !

తే॥ గీ॥ ఎట్టివారలయింటను • బుట్టనేమి
ఎట్టివ్రతములఁ జేయుచు • నెగడనేమి
ఎట్టిదానముల్ సేయుచు • నెగడనేమి
ధాతకీయుండు సత్కృప • తాల్పఁడయ్యె.

లక్ష్మ—(రామునితో) అన్నయ్యా ! మీయిరువురును మీదారినిజూచుకొనిరి.

శా॥ అన్నా సందియమేల; నామనవి నీ•వాలింపుమీ మ్రొక్కెదన్
నిన్నుంగొల్చుచువచ్చెదన్ వినుము నే • నిన్బాయఁగాఁజాల; సం
పన్నత్వంబును బాసియున్న పురిలో • వాసంబునుం జేయఁగా
వ్యాసక్తి రేజము సమ్మతింపదుసుమీ • పృథ్వీశ్వరా సోదరా.

అన్నా! నీవు నన్నుంగొనిపోవనిచో నాదారి నేను జూచుకొనెద. ప్రాణములత్యజించుటయే నాదారి.

రామ—తమ్ముఁడా ! ఏమి ! నీపిచ్చి ! భరతునిగొల్చుచుండరాదా !
లక్ష్మ—అన్నా ! నిన్నుబాసి త్రుటికాలంబైనను బ్రతుకఁజాల.
రామ—అట్లైన నీయభీష్టంబును దీర్చికొనుము.

దశ—అయ్యో !

ఉ॥ భూమిని సర్వసంపదలు • పూజ్యులబంధులనెల్లబాసి ; శ్రీ
రాముఁడు లక్ష్మణుంగలసి • రమ్యచరిత్రి సుశీలసాధ్వి ; యా
భామనుగూడియేగునిఁక • బాపపుగ్గె కకతంబునం గటా
రామునిబాసి యేటికిటు • ప్రాణముదాల్పఁగనెంతుఁ జిత్తమా.

(ఇంచుకయూరకుండి) సుమంత్రా !

సుమంతుఁడు—(ప్రవేశించి) ఏమిసెలవు ?

దశ—రామ లక్ష్మణ సీత లరణ్యంబులకేగుచుండిరి. సమస్తసైన్యంబులును, సంపదలును వారివెంటఁబంపుము.

కైక—అట్లు వలసిపడదు. వీరుమువ్వురును నారయెదుట నారబట్టలుగట్టికొని యరణ్యంబులకేగవలయును.

దశ—హా! ఎంతకష్టమెంతకష్టము. చూడఁజాల, చూడఁజాల. (అనిమూర్ఛిల్లుచున్నాఁడు)

రామ—(కైకతో) తల్లీ! భవదిష్టప్రకారము నారబట్టలదాల్చియేపోవుదుము. కృపవహించియిప్పింపుడు.

కైక—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించి నారబట్టలనీయఁగా రామ లక్ష్మణ సీతలు ధరింతురు.)

రామ—తమ్ముఁడా! ఇంకమనమేగి కౌసల్యాసుమిత్రాంబల యనుజ్ఞవడసి, వనంబులకేగుదము. (సుమంత్రునిజూచి) సుమంత్రా! రథముసిద్ధముసేయుము. (కైకంజూచి) తల్లీ! ఇంకమాకనుజ్ఞనిమ్ము.

కైక—నాయనా! రాఘవేంద్రా! నీధర్మతత్పరతయే నిన్ను రక్షించుఁగాక.

లక్ష్మ—తల్లీ! అన్నగారివెంట నరిగివచ్చెద.

కైక—సోదరభక్తిగల నీకు శుభంబగుఁగాక.

సీత—అత్తగారూ! నాథుంగొల్చుచు నేగివచ్చెద.

కైక—అమ్మాయీ! జానకీ, అరణ్యంబులయందు గడుజాగరూకతతో మెలంగుచుండుము.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ద్వితీయాంకము.

శ్రీరామప్రవాసము.

తృతీయాంకము.

రంగము—గంగాతీరము.

[రామలక్ష్మణసీతలు, సుమంతుఁడు ప్రవేశించుచున్నారు.]

రాము.—నే నెందులకును విచారింపను గాని మన మరుదెంచునప్పుడు శోకంబును బట్టఁజాలక చింతించిన తండ్రిగారిం దలంచిన నాకు దుఃఖంబు పొరలిపొరలి వచ్చుచున్నది. ఆతండ్రిగారు మనరథంబును వెంటాడెఁ జుచు.

శా॥ ఓరామా! ననుబాసి ఘోరవనిలో • నుండంగనీవేగుదే
యేరీతిన్ భరియింతు జీవములనే • నిచ్చోట ; హాసారథీ
తేరుండోలకుమయ్య నాపుముత్తృటిన్ • ధీవర్యునిం రామునిన్
జేరన్ వచ్చెదనన్న తండ్రికొఱకై • చింతింతుఁ జిత్తంబునన్.

దీనికిఁ గారణంబు నేనే కదా!

సుమం.—కుమారా! నీ వెట్లగుదువు! కైకయరాజనందన కదా యిందుకు గారణంబు.

రాము.—పాప మామె యేమిచేసినది?

తే॥ గీ॥ ఆమెకరుణచేతనుగాదె • యఖిలమునులు
వాసమునుసేయునట్టి సద్భవ్యవనము
పావనంబైనగంగాప్రవాహ మెలమి
గనులకింపుగాఁ జూడంగఁ • గలిగెమనకు.

లక్ష్మ.—అన్నయ్యా! ఇంతకును మీ శాంతమే యింతపనులకు దెచ్చినది.

సీత—అబ్బా! సూర్యభగవానుం డాకాశంబునఁ దనవేఁడికిరణాలని బూర్తిగాఁ బ్రసరింపఁజేయుచున్నాఁడు.

రాము—(జానకింజూచి)

మ॥ జనకక్ష్మాధవచంద్రుకూర్మిసుతవై ♦ సర్వంసహామండలీ
ఘనదోఃపీఠినిదాల్చునాదశరథ ♦ క్ష్మాభర్తకీ వెంతయో
యనుఁగుంగోడలవై తలంపఁగను నాకర్థాంగివై యక్కటా
వనసంచారముసేయఁగావలసెఁగా ♦ ప్రాణేశ్వరీ జానకీ.

సీ॥ పరిచారికాజనుల్ ♦ నిరతంబుసేవింప
వరలుచుందువుకదా ♦ పడఁతిమిన్న
ఉద్యానవనమందు ♦ నొప్పఁగాఁదిరుగుచుఁ
జెలఁగుచుందువుకదా ♦ చిగురుఁబోఁడి
మహనీయమణిమయ ♦ మందిరంబులయందు
వసియించెదవుకదా ♦ వారిజాక్షి
హంసతూలికపాన్పు ♦ నందునశయనించి
యలరుచుందువుకదా ♦ లలితచరిత
తే॥ గీ॥ అట్టిసౌఖ్యంబులనుబాసి ♦ యకట నీవు
నన్నుఁగూడి యరుగుదెంచి ♦ వన్నెదొరఁగి
పడఁగలేనట్టికష్టముల్ ♦ పడుచునుంట
యెట్టులోర్వంగఁగలుగుదు ♦ నిప్పుడబల.

సీత—సీ॥ పతితోడనున్నప్డు ♦ భయదమృగంబులే
ఘనపరిచారికా ♦ జనములౌను
ప్రాణేశ్వరునితోడ ♦ వనవాసమైనను
నుద్యానవనమౌచు ♦ నొప్పుచుండు
కోమలాంగునివెంట ♦ కొండలందుండిన
మందిరంబులెయౌచుఁ ♦ బరఁగుచుండు

హృదయనాథునిగూడి ♦ నేలపైఁ బండిన
తల్పంబెయగుచును ♦ దనరుచుండు.

తే॥ గీ॥ ప్రాణనాథునితోనుండి ♦ పడుచునున్న
కష్టమంతయు మిగులసౌఖ్యంబె యగును
పతిని సేవించివరలెడి ♦ పడఁతికెపుడు
రమ్యగుణసాంద్ర శ్రీరఘు ♦ రామచంద్ర.

నాథా! మీచెంగటనుండి నేఁ బడుచున్న కష్టంబులన్నియు నాకు సుఖంబులే. మీరు నన్నుంగూర్చి యావంతయుఁ జింతింపనలదు.

మ॥ జగతీనాథులు పెక్కుమంది ముదిత ♦ స్వాంతంబుతో నెప్పుడున్
మిగులన్ బూజలు సేయుచుండఁగను నీ♦పృథ్వీతలంబేలఁగాఁ
దగునీవే యిటురాఁగ నిన్ గొలుచుచున్♦నా మానుసంతోషమే
వగపీరీతిని బొందువారలము భా♦వంబందుఁ బ్రాణేశ్వరా.

సుమం—(తనలో) ఆహా! ఏమి. ఈజానకీదేవి సదయహృదయము. తన్నుం గూర్చి చింతజెందు శ్రీరాముని కట్టివాక్యములఁ జెప్పి సంతాపమూర్చుచున్నది. అక్కటా! వీరి కట్టియిక్కట్లు రాజిల్లెనే. (కైకనుద్దేశించి)

తే॥ గీ॥ ఎంతకార్యంబుగావించి ♦ యెగసినావు
పాపమంచును నెంచక ♦ పాపరహితు
రాము రామయుక్తముగను ♦ గ్రొత్తవులకు
వాసమును సేయఁబంపితే ♦ పాపి కైక.

ఓ! కేకయరాజనందనా! దీనివలన నీ వందులాభ మేమియున్నది? లోకంబునఁ గైక యిట్టి దుష్కార్యంబు చేసెనన్న దుర్యశంబుతప్ప మరియొండు లేదుకదా. అయ్యో! ఏమి నావెఱ్ఱి! ఆమె నననేల? ఇదియంతయు దశరథునిచుండే యున్నది.

తే॥ గీ॥ ఎఱిఁగియో యెఱుంగకనో తా♦నిట్టివరము
లీయఁగాఁగోరుగాకను ♦ నింతికైక

గోరినంతనె దశరథ ♦ కులవర్యోశుఁ
జేలసమ్మతించెను వీరి ♦ నిట్లుబంప.

ఏమిది ! నే నజ్ఞానాబ్ధిలోఁ బడితినే. దశరథుండు మాత్ర మేమిచేసెను ?

తే॥ గీ॥ ధాతలిఖియించె నీరీతి ♦ ధరణికులుని
జాయతో వనవాసంబు ♦ సల్పుమంచు
దానిదప్పింపనెవ్వారి ♦ తరము ; మనుజు
లనఁగనెంత యాతనిప్రాఁత ♦ కష్టపడఁగ.

ఇంతకును ధాతవిధించినప్రకారము జరగక మానదు. ఆహా ! రామలక్ష్మణసీతలకు జా-చిన నాకు దుఃఖము పొంగిపొంగియే వచ్చుచున్నది.

చ॥ తనయులు లేరు లేరనుచుఁ ♦ దద్దయుఁబూజలు సల్పిసల్పి స
జ్జనసుతిపాత్రులౌ సుగుణ ♦ సాంద్రుల నల్వురఁగాంచియొప్పదుర్
గనులకువత్తులట్లుగను ♦ గాంచెడిపంక్తిరథుండె యక్కటా
వనములలో వసింపఁగను ♦ బంపెనువీరలనంచుఁ గుందెదన్.

ఎండలోఁ జను చుండుటంజేసి వీరి ముఖంబులన్నియు గాంతిదఱఁగి వాడియున్నవి. ఎండ కన్నను వానకన్నను నెఱుంగని వీరికిట్టి ఘోరకాననవాసంబును సల్పు దురో కదా.

రాము—హనుమంతా ! ఏదియో విచారించుచున్నట్లున్నావు.

హను—నాయనా ! రామభద్రా !

మ॥ ధరణీపాలురుభక్తిమ్రొక్కఁగను సప్తద్వీపభూచక్రమున్
బరిపాలించెడివాఁడవౌదువని నేభావంబునందెంచఁగాఁ
జిరభాగ్యంబును రాజ్యమున్ విడిచి శ్రీసీతామహాదేవియున్
వరసౌమిత్రియు వెంటరా వనములన్ ♦ వాసంబునుం జేయఁగా
నరుదేరన్ ; విధిప్రాఁతయంచునిరతం ♦ బాత్మన్ విచారించెదన్.

రాము—హనుమంతా ! ఎంతభక్తివాఁడవు !

చం॥ జనకునిసత్యమున్నిలుప • జాయయుఁదమ్ముఁడువెంటరాఁగ నీ
వనముల గొన్నివర్షములు • వాసముసేయఁగవచ్చె రాముఁడం
చును ముదమందకెట్టులను • చోద్యముగావిలపించెదేల ; నీ
మనమున; జాలిఁజాలునిఁక • మానుగధైర్యము బూనుమొప్పఁగన్.

సుమం—సహజధైర్యశాలివగు నీ వట్లనక మరి యెట్లందువు. నీకట్టిస్థితి ప్రాప్తించినందున నీకుఁ జింతలేదు గాని, నాబోంట్లకుఁ జింతలేదా. నీసుగుణంబులు వర్ణించుచు నిన్నుఁ బాయలేక నీవెంటఁ బడి యెంతయో దుఃఖించిన పురజనుల దుఃఖంబును నీవు చూచితివి కదా.

రాము—సుమంతా! నీకు నాయందుఁగల్గు ప్రేమచే నట్లు వక్కాణించుచుంటివి. అది యట్లుండనిమ్ము. తండ్రిగారి సత్యంబు గాపాడ నిట్లుచేయుట శ్లాఘ్యమైన కార్యమే కదా!

సుమం—(సీతంజూచి) తల్లీ! జనకరాజపుత్రీ! పరిచారికాజనంబులు నిరంతరంబును గొలువ రత్నసౌధంబులయందు విరాజిల్లు నీకట్టిస్థితి సంభవించెనమ్మా!

సీత—సుమంతా! శ్రీరామసన్నిధానమునఁ బడు కష్టంబులన్నియు సుఖంబులే సుమీ.

సుమం—(లక్ష్మణునిఁజూచి)

తే॥ గీ॥ ఎపుడుకోపమేగాని యిం • కెఱుఁగవేమి
వెఱ్ఱివాఁడవునాయనా • విడిచియుండఁ
జాలకేరీతిరాముని • చరణయుగము
భక్తితోడ సేవించుచు • వచ్చితీవు.

లక్ష్మ—సుమంతా! అన్నగారన్న సాక్షాద్విష్ణుమూర్తియే కదా.

చం॥ సరసిజసంభవాదిసుర • సంఘకిరీటవినూత్నరత్నసం
స్ఫురితమరీచిజాలపరి • పూరితపాదసరోజయుగ్ముఁడై
వరలు మదీయసోదరుని • భవ్యతరంబుగసేవజేయుచీ
కరణినినేనువచ్చుటది • కాంచఁగ నాదగుపూర్వపుణ్యమే.

సుమం—తండ్రీ! నీ వెంతయు ధన్యుండవు!

రాము—(అందఱినిఁజూచి) ప్రేయసీ! లక్ష్మణా! సుమంతా! చూడుఁడు.

సీ॥ ఆద్యంతరహితుఁడై ♦ యలరారు హరిపాదాం
భోజంబులెంచంగ ♦ బుట్టినిల్లు
సకలజనోద్భాసి ♦ సౌందర్యవారాసి
వారణాసీపురి ♦ వాసభూమి
పార్వతీవల్లభు ♦ మకుటాగ్రరంగ త్ప్రి
దేశంబు నాట్యాంప్రు ♦ దివ్యసీమ
స్నానమాడినయంత ♦ సర్వపాపంబులఁ
బోవ్రోలనెంచుట ♦ భూరిగుణము

తే॥ గీ॥ అట్టిపరమపావనమహాచు ♦ నలరుగంగ
జూడుఁడీ మదికిమిగుల ♦ జోద్యముగను
గనులపండువయగుచును ♦ గ్రాలుచుండె
దాటబోదమురండింక ♦ దానినిపుడు.

సుమం—(తనలో) రాముండు గంగను దాఁటుదమని చెప్పినంతనే నాప్రాణంబు తెగిరి పోవుచున్నవి. ఇంక నీతఁడు నన్ను సాకేతంబునకు మరలి పొమ్మనును గాఁబోలు.

తే॥ గీ॥ రమ్యగుణశీలుఁడైన శ్రీ♦రామభద్రు
జానకీయుతంబుగను నీ♦కాననముల
డించిపోవంగ నేరీతి ♦ నెంచఁగలవు
చిత్తమా! నీకు లేదొకో ♦ చింతయకట.

ఒకవేళ రాముండు నన్నుఁ బొమ్మన్నచో నాతనిని వేడికొని యెట్లయినను నాతనిం గొల్చుచుఁ బోయెదను.

(అందఱును నడచుచున్నారు)

లక్ష్మ—అన్నయ్యా! మనముగంగను సమీపించినాము,

తే॥ గీ॥ స్నానమాడినయంతనే ♦ సకలమునులు
సురలుపావనత్వముగాంచి ♦ శోభగాంతు
రెందు; నట్టిగంగానది ♦ నిపుడుకాంచ
గల్గితిమి మనకన్నుల ♦ కఱవుదీర.

(అందఱును గంగను సమీపించుచున్నారు.)

[గుహుఁడును నిరువురు సేవకులును బ్రవేశించుచున్నారు.]

సేవ—ఈరెవరుబాబో. సూడ్డానికి మా బయమేత్తుంది.

గుహు—ఎఱ్ఱిమొగాల్లాలా! భయమెందుకేసి. ఈరెవరో గొప్పోరులాగున్నారు. కనుక్కుందాము రండరో! (రామాదులం జేరి) ఎవరు బాబయినా మీరు. ఈయడవి లోకి వచ్చారు!

సుమం—నిషాదా! వీరి నెఱుంగవా?

గుహు—(పరికించి) ఈరెవరో నాకు గెప్తిలేదుగాని నీవు సుమంతయ్యావు కావటయ్యా!

సుమం—అవును. నీవు దశరథభూపాలుని నెఱుంగుదువుకదా,

గుహు—అయ్యబాబో! అమారాజును ఎఱుగనోరెవరున్నారు. ఆయనకు నన్నునూ నేస్తే ప్రాణంతో సమానముగా సూసకొంటాడు. ఆచక్రవర్తికి నేను కిస్తు చెల్లించడంలేదూ.

సుమం—(రామలక్ష్మణసీతలను వేరువేరుగఁ జూపుచు)

ఉ॥ ఈతఁడురాముఁ డాదశర ♦ థేశునిజ్యేష్ఠసుతుండు చూడుమీ
ఈతఁడులక్ష్మణుం డతని ♦ కెంతయుఁగూర్చెడిసోదరుండు నీ
పూతచరిత్ర యాజనక ♦ భూపతిముద్దులకూఁతురైన శ్రీ
సీత, సుశీలురామునకుఁ ♦ జెన్నలరారెడిభార్యయేసుమీ.

గుహు—మరిసిపోయినానుగాని యీరొదరిని నెఱుగుదునయ్యా! ఈఁటకిమధిలాపురం పెళ్లి అయోధ్యకు వచ్చినప్పుడు నేను సూసిన్నా, లేకుంటేయ్యాన్ని కాన్కలు పట్రాలేదంటయ్యా!

సుమం—ఇంకనేమి. అందఱును నీపల్లెఁ గొనిపోవారే.

గుహు—(సేవకులంజూచి) ఓరే! ఈరుమనప్రభువులురా! రామయ్యగారిపాదాలికి మొక్కండోసి

(గుహుఁడును తక్కిన నిషాదులును రామునిపాదంబులకు మ్రొక్కుచున్నారు)

గుహు—ప్రెభువులు రావడంసేతి మేమంతా పావనమైనాము అయ్యా! రామయ్యతండ్రీ. బాబూ; లచ్చుమయ్యా! తల్లీ! సీతమ్మా! ఎండదాకి మొగాలువాడినాయి. ఈసెట్టునీడకు దయసేయండి.

(అందఱును వృక్షమునీడకు జేరుచున్నారు)

గుహు—(రామునిజూచి) నాయినా! రామయ్యా; చాలాసుకుమారులు మీరు యీయరణ్యాలకెందుకొచ్చారు బాబూ సీతమ్మతల్లినిగూడ యెంటేసుకొచ్చారు. అయ్యో! ఇదేంటయ్యా కిరీటం బుజకీర్తులు వదిలేశారేమి. మునివేసాలుదాల్చినారు!

రాము—నిషాదా!

తే॥ గీ॥ తండ్రిసత్యంబుగాపాడ • దరుణిగూడి
తమ్ముఁడును నెంటరాగ నీ • మన్మ్మతోడ
వనములందున వసియింప • వచ్చినాము
తపసివేషంబులను నిట్లు • దాల్చినాము.

గుహు—ఆవేంటిబాబూ తండ్రిగారిసత్యంబుగాపాడడమేంటి.

సుమం—నిషాదా! కైకాదేవిగారిని నెఱుంగుదవుగదా. దశరథమహారాజాగారామెకి దివఱకు రెండువరంబులిచ్చియున్నారు. ఆకారణంబున నమ్మహాదేవి యావరంబులనిప్పుడిమ్మనికోరెను. అందుమొదటివరంబు భరతుని రాజాగాజేయుమనియు, రెండవది రాముని నరణ్యంబులయందుఁ బదునాల్గువత్సరములు వసియింపఁబంపుటయు, దానంజేసి సత్యవాక్పరిపాలనంబునకై యీరామచంద్రుండు వనంబులకరుగ, దశరథుండు సమ్మతించె. అదియే వీరిరాకకుఁ గారణంబు.

గుహు—దశరదమారాజుగూడా కైకమ్మగారిమాటయిని రామయ్యగారిని వనాలికి బంపడానికి యొప్పుకున్నాడటయ్యా! భార్యమాటంటే అంతతీపికాబోలును. (రామునిజూచి) ఓరామ్మబాబూ! ఇంకంతా తెలిసింది. ఇంకమీరింకొక్కడుగైనా ముందుకెళ్ళొద్దు. అయోధ్యకేమరలండి. నేను మీతో నాయూకను దీసికొనివస్తాను. భరతయ్య రాజ్యమెల్లా యేల్తాడో చూస్తాను.

రాము—నిషాదా! నీవట్లనవలదు. తండ్రిసత్యంబుగాపాడుటయే నాకుఁ బరమధర్మంబు. నీకు మాయందున్న భక్తికి మెచ్చితిని. ఇంక మేమిప్డు ఈగంగానదిని దరింపవలయును. కావున మాయందు గృపవహించి నావనుసిద్ధముసేయుము.

గుహు—అయ్యబాబో! మీరడవులోకిపోతూంటే నేను సూస్తూయూరకుండగలనా. పోనీ నాయినా! మాపల్లెరాజ్యంబు పాలిస్తూ సక్కంగా మమ్ములన్నిరక్షిస్తూ యిక్కడుండండి. మేముమీపాదాలికి సేవచేస్తూవుంటాము. మీకేమి యభ్యంతరము లేదు.

రాము—నిషాదనాథా! నీకారుణ్యమునకు స్వాంతంబున మిగులసంతసించితిని. రాజ్యంబుతోఁగాని, సౌఖ్యభోగంబులతోఁగాని, నాకేమియుఁబనిలేదు. తండ్రిగారి సత్యవాక్యంబు బరిపాలించుటయే నాకు ముఖ్యము. ఇంకనీవు మారుపలుకక నావను సిద్ధముజేసి గంగానదిందాఁటింపుము.

గుహు—మీరల్లానెలవిస్తే నేనేంసేస్తాను. సిత్తంబాబూ నావతీస్కొస్తాను (నిష్క్రమించుచున్నాఁడు)

రాము—(సుమంతునిజూచి) సుమంతా!

ఉ॥ మాయెడ బ్రేమచేత నను • మానముబూనకొంతయైన నీ
పీయెడ దేరుదోలుకొని • యింతటిదూరమువచ్చినావు భూ
నాయకుఁడంపగానిటు ; మనంబుననిప్పుడునిన్ను నేనెడం
బాయగ బుద్ధిపుట్టదిఁకఁ • బాయకతప్పదు నేమిచెప్పదున్.

ఆర్యా! సుమంతా! మాయందుండు ప్రేమచేఁ గడుదూరంబు శ్రమపడివచ్చితివి. ఇంక మేము గంగానదిందాఁటి యడవులకుబోవుదుము. కావున నీవిచ్చటనుండి రథంబును మరలించుకొని పురంబునకేగుము.

సుమం—నాయనా! రామభద్రా! నిన్నిఘోరారణ్యంబున విడిచి యేరీతిని బోవఁగలుగుదును.

తే॥ గీ॥ ఎత్తిపెంచితినిన్ను నే • నెంతయైన
వలువయుంతియుబురదయా • భారిఁజక్క
బెట్టుకొనిచరియించితి • బ్రేమతోడ
అక్కటానిన్ను బాసి యెట్లోర్తుగువాడ.

అయ్యో! వచ్చునప్పుడు మీయందఱిని రథముపైఁ బెట్టికొనివచ్చి, యిప్పుడు శూన్యరథంబుతో నేనేరీతిని నయోధ్యం జొత్తు. రాఘవేంద్రా! నిశ్చయముగా నిన్నెడఁ బాసిపోవఁజాల. నిన్ను సేవించుచు నరుదెంచుటకు లక్ష్మణునితోఁ పాటు నాకుఁ గూడ ననుమతినీయుము.

రాము—సుమంత్రా! నీకీవిచారమేల? తండ్రియాజ్ఞాప్రకారము పదునాల్గువత్సరంబులను నరణ్యంబునఁ ద్వరలోఁ గడపివచ్చెదను. మాయందుండు ప్రేమచే నీవట్లు చింతించుచుంటివి. నిన్ను బాయుటకును మాకుఁ జిత్తంబు సమ్మతింపకున్నది. కాని విధియాజ్ఞ యనుల్లంఘ్యనీయముకదా. ఇంకనీవు విచారంబుదక్కి పురంబునకేగి, మాకై మిక్కిలిపరితాపమందు తండ్రిగారికి ధైర్యంబు జెప్పుచుండుము.

సుమం—అయ్యో! రఘునందనా! దీపములేనిమందిరముభాతి దనరుచున్న యీయయోధ్య కెట్లుబ్రవేశింతు. తండ్రీ! నన్నుఁగూడ నీవెంటఁగొనిపొమ్ము. నీచరణదాస్యము సేయుచు నచ్చెద.

రాము—ఇంక నీవు చింతింపక ధైర్యంబునుదాల్చి పురంబునకేగుము.

తే॥ గీ॥ గంగదాఁటితిమంచు నై ♦ కమ్మతోడ
నమ్మగావచియింపుమీ ♦ నెమ్మినీవు
మాకునై చింతనొందెడి ♦ తమ్మికళత్రు
ధైర్యవంతుని జేయుమీ ♦ దయదలిర్ప.

మాతల్లులు ముప్పురకును నమస్కారమాచరించితినని చెప్పుము.

లక్ష్మ—అయ్యా! సుమంత్రా! కైకమ్మగారు మమ్ములను నమ్ముదురో నమ్మరో గంగానదిం దాఁటించినచ్చితినని చెప్పుము. మరియు మాతల్లిసుమిత్రాదేవితోడ,

తే॥ గీ॥ నీదునాజ్ఞను మాశ్రీపై ♦ నెమ్మిదాల్చి
జానకీనాయకునిపాద ♦ సరసిజముల
భక్తిమీరసేవింపుచు ♦ వరలుచుండె
లక్ష్మణుఁడటంచుఁ జెప్పు మాహ్లాదమెసఁగ॥

మాతండ్రికిని దల్లులకు నమస్కారములని చెప్పుము.

సీత—సుమంత్రా! ముప్పుర తల్లులకును మామగారికిని నమస్కారమాచరించితినని చెప్పుము.

సుమం—ఆహా! మిమ్ముఁబాసిపోవుటకు నాకుఁ గాళ్ళురాకయున్నవి.

గుహు—(ప్రవేశించి) బాబూ! నావసిద్ధముచేసినాను.

రాము—ఇదిగో! వచ్చుచున్నాము (సుమంతునిజూచి)

ఉ॥ కాననమున్వసింపగను ♦ గామినితోడనునేగితంచునుం
మానసమందుఁ జింతిలక ♦ మాటికి మాటికి; నింకధైర్యముం
బూనుమటంచుజెప్పు పరి ♦ పూర్ణకృపారసమూనుచున్ సుమం
తా! నినునమ్మియుండెదను ♦ తండ్రినిగూర్చిమనంబులందునన్.

ఇంకనీవేగము మేముపోయివచ్చెదము.

సుమం—(కన్నులనీరుగార్చుచు) తండ్రిలారా! మిమ్మెడబాయనలవిగాచ్చినందులకెంతయో చింతించుచున్నాఁడ. నీయాజ్ఞదప్పరాదని పోవుచుంటి. నాయనా! రాఘువేంద్రా! తండ్రిసత్యవాక్యంబు బరిపాలింపఁదలంచి యరణ్యంబులకేతెంచిన నీవు పదునాల్గువత్సరంబులనుగడపి సుఖులై సాకేతంబున కేతెంచెదవు. అరణ్యావాసంబుసలిపి మీరేతెంచుసరికి సుమంతుండుండునో యుండడోకదా. ఒక్కసారి మిమ్ముఁగౌఁగిలించుకొననిండు. (రామలక్ష్మణుల గౌఁగిలించుకొనుచున్నాఁడు.)

రాము—సుమంతా! ఇంకవిచారంబుదక్కినీవేగుము. లక్ష్మణా! సీతా రండు.

(అందఱును నిష్క్రమించుచున్నారు)

ఇది తృతీయాంకము.

శ్రీ రా మ ప్ర వా స ము.

చతుర్థాంకము.

[కైకమందిరము—ప్రవేశము కైక, భరతుఁడు

భర—హా! పాపీ! ఎంత దుష్కార్యంబాచరించితివి. నీమూలంబున సూర్యవంశంబునకెల్ల దుర్యశంబు సంభవించెనే,

తే॥ గీ॥ రమ్యగుణధాము రాము న • గ్రాటవులకుఁ
బంపి సూర్యవంశంబును • బాడుసేయ
భూమియందుఁబుట్టితివి కాఁ • బోలు నీవు
కేకయావనీందురినకు దుష్కీర్తిఁగొలుప.

అయ్యో! ఎంతకార్యం బాచరించితివి. నిన్నుఁ దనతల్లికంటె నెక్కుడు ప్రేమతోఁ జూచు శ్రీరామునకా యొగ్గుసల్పితివి. అమ్మహాత్మునకు నాయందున్న వాత్సల్యముగూడ తగ్గునట్లు చేసితివి. పాపం బాతఁడు దీనికంతకును గారణంబు నేనే యని యెంతశోకంబును స్వాంతంబునఁ జెందెనో కదా. అక్కటా! సోదరవత్సలుండగు మాయన్న కరణ్యవాసంబుగతి గల్పించితివా! ఛీ! దుష్టబుద్ధీ! నీముఖంబుజూచినఁ బంచమహాపాతకంబులు సంభవించును. ఓసీ! ఎంతపాపంబునకొడిగట్టుకొంటివి.

ఉ॥ రాముని దేవసన్నిభు నరణ్యములన్ జరియింపఁ బంపి, సు
త్రామనిభుండు తండ్రి నిటు • ధారుణి బాయఁగఁ జేసినావుగా
గోముఖపుండరీకగతిఁ • గోమలివై తివి నాదుతండ్రికిన్
భూమిని నిన్నుఁ జంపినను • బొందదు పాపము వేయునేటికిన్,

అయ్యో! ఇట్టి పరమచండాలివని తెలియక మాతండ్రి నిన్నుఁ జేపట్టి మోసపోయెను గదా. నిరంతరంబును ధర్మంబుదప్పక పాలించు నాతండ్రిమృతికి నీవేకదా కారణంబు. ఓసీ! పాపీ! ఆరామచంద్రుని యరణ్యావాసంబును గూర్చి యాతఁడెట్లుచింతించెనోకదా. అన్నా! ప్రాణములబోవుపట్ల నాపిత్రియాజనకుండు రామునికై యెంత విలపించెనోకదా. ఎండకన్నను వానకన్నను నెఱుంగక శుద్ధాంతసౌధంబులయందు వసించు సౌఖ్యంబందు సీతామహాదేవి కెట్టి యిక్కట్లు గల్పించితివి. అన్నగారి పదంబుల సేవించు వెంటనేగు భాగ్యంబు లక్ష్మణునకు లభించెను. రామలక్ష్మణసీతలులేని యీ యయోధ్య నెత్తిని గట్టుకొనఁ దలంచితివా? ఆరామునికై జనంబు లెట్లు విలపించుచుండిరో చూడుము. పాపీ! ఇట్టివరంబులు కోరుమని నీకెవ్వ రుపదేశించిరి. (ఇంచుకయూరకుండి దశరథు నుద్దేశించి) హా! తండ్రీ దశరథభూపాలా! నాపైన నీవేమి యనుమానమందితి వోకదా. ఈకైక యిట్లు గోరుననియు, రాముఁడిట్లు వనంబుల కేగుననియుఁ దెలిసియుండినచో నేను నందిగ్రామమున కేగక యుండుదునుగదా. జనకా! దుర్మార్గురాలగు నాతల్లివలన నీవెట్లు వంచింపఁబడితివి. అయ్యో! రామవియోగంబునఁ బ్రాణంబులఁబాసి మమ్మందఱను వీడిపోయితివా? అయ్యో! ఇట్టి తుచ్ఛవరంబులుగోరిన నాతల్లిని నీవేల సైరించి యూరకొంటివి. ఖడ్గంబున కెఱయిచ్చియుండినచో బాగుండునుగదా. అవును. సత్యవాగ్వ్రతుండవగు నీవిట్టికార్య మేల చేయుదువు?

కైక—కుమారా! శాంతివహించి యొక్కింత నామాటలు లాలింపుము. గతించినదానికై నీవిట్లు చింతింపకుము. ఏతెంగియో యెఱుంగకనో యిట్లాచరించితిని. నలువురిలో నన్నల్లరిబెట్టక రాజ్యంబు నేలుకొనుము.

భర—ఛీ! పాపీ! ఇంకను సిగ్గులేక నాతో సంభాషించుచుంటివా. నన్ను రాజ్యం బేలుమని బోధించుచుంటివా! ఔరా! ఎంతసాహసము. మాయన్నగారులేని యీరాజ్యంబు నేను బాలింతునా! నేనును రామచంద్రుఁ దెచ్చుటకుండెదనో కనుఁగొని యాతని చరణంబులు సేవించుచు నేనును వచ్చుట నేయుండెద.

[తెరలో]

కుమారా! భరతా! నీవేల సందియంబందెదవు? మీతల్లిగారు చెప్పినప్రకారము రాజ్యంబు బాలింపుము. నీవేలుదువనియేకదా యామె యింత ఘనకార్యము చేసినది, ఆమె యభీష్టం బేల చెల్లింపకుందువు?

[తెరలో]

ఓయీ! మందరయని రొయుంగుము.

భర— ఆఁ! ఏమీ! మందర యిట్టి దుర్బోధచేసెగా! మందరను బట్టికొని దండింపవలయును. రమ్ము.

[తెరలో]

నీవు వచ్చుచుంటివని నూతిలోఁబడఁ బరుగిడుచున్నది,

భర— ఇదే వచ్చుచున్నాను. పోనీయక పట్టుకొనుము.

(శత్రుఘ్నునితో నిష్క్రమించుచున్నాడు.)

(తెరవాలును)

రంగము—చిత్రకూటము.

[ప్రవేశము రాముఁడు, సీత.]

రాము— తే॥ గీ॥ ఎండకన్నెఱుఁగదు వానకన్నెఱుఁగదు యెఱుఁగ
నెప్పుడక్కటా నావెంట ♦ నేగుదెంచి
పడగరానట్టికష్టముల్ ♦ పడుచునుండఁ
జూచియెట్లోర్తునిన్నును ♦ సుందరాంగి.

ఓ! జనకరాజపుత్రీ! నీవు పడుచున్న కష్టములు చూడలేక నాగుండెలు పగిలిపోవుచున్నవి. వేనవేలు దాసీజనంబులు నిరంతరంబును భక్తిమీర సేవింప శుద్ధాంత సౌధంబులయందు వసియించు నీకు భీకరశార్దూలమృగంబుల కాకరంబైన ఘోరారణ్యంబులయందు వసియించు గతి పట్టెనుగదా. అయ్యయ్యో! వామూలంబున నెట్టికష్టములు పడుచుంటివి. ఓవిదేహరాజనందనా! నన్ను వివాహంబాడి నిరంతరంబును సౌఖ్యాంబుధిని దేలుదునని తలంచి నాకు నిన్నొసంగెఁగాని; నాతోడ నీవుగూడ నరణ్యంబులపాలగుదువని నీతండ్రి తలంపలేదుకదా. నావెంట రావలదని యెన్నిసారులు నొక్కిచక్కాణించినను వినకుండ వచ్చి పడరానిపాట్లు పడుచుంటివికదా. అయ్యో! నీదేహం బెట్లు కృశించినదో చూడుము. పంచభక్ష్య పరమాన్నంబులతోడను, దధిఘృతక్షీరంబులతోడను ననుదినంబును గడుపార భుజియించు నీవు కందమూలఫలంబులు భుజియింపుచుంటివికదా.

సీత—నాథా! ఎట్లుపలుకుచుంటిరి. నేను కష్టంబులఁ బడుచుంటినా! పతి చెంగట లేకుండ వేనవేలు దాసీజనంబులు బరిచర్యలు నేయుచుండ శుద్ధాంతసౌధంబుల యందు వసించుచుండినను బడఁతికి సౌఖ్యంబు గలుగునా! పతినివిడనాడి తాను సౌఖ్యంబుగందఁదలఁచెడి పతిబ్రతు కేల? ఎన్నియిడుములు ప్రాప్తించినను పతి నిమాత్రమెన్నఁడును విడఁబాయక చరించు సద్గుణాఢ్యయగు యువతి యుభ యలోకపూజితయై తనరును. ఓప్రాణేశ్వరా! నేను శ్రమపడుచుంటినని మీ రెప్పుడును దలంపవలదు. మీచెంగటనుండి నేను బడుచున్న శ్రమయంతయు సౌఖ్యంబుగనే భావించుచుంటిని. మిమ్మెడఁబాయక మీవెంటవచ్చుట నాపూ ర్వపుణ్యావిశేషంబని సంతసించుచుంటి.

రాము—రమణీమణీ! నాయందుండు భక్తిచే నీవట్లు సహించుచుంటివిగాని శ్రమ లు సుఖములెట్లగును. అంతటి మహారాజు గర్భంబున జన్మించి దశరథునకుఁ బె ద్దకోడలవై నాకు భార్యవగు నీకీ యిడుములు తప్పలేదుకదా! అవును. ఇందు లకుఁ జింతింపనేల? సమస్తంబును నాభారతీపతి లిఖించినట్లు జరుగుచుండును గదా.

సీత—నాథా! జగంబెల్ల ధాతవశంబేకదా. చీఁకటులు పోయి వెన్నెల వచ్చునట్లు దే హం బెప్పుడును గష్టసుఖంబులు సమంబుగా ననుభవింపవలయును. ఇందుకై మీరు విచారింపవలదు.

రాము—అవును నీవు చెప్పినది నిశ్చయమే.

[తెరలో ధ్వనివినవచ్చును]

సీత—ప్రాణేశ్వరా! ఏదియో ధ్వని వినవచ్చుచున్నది. రాక్షసు లెవ్వరును వచ్చుచుం డుట లేదుకదా.

రాము—అవి రాక్షసార్భాటంబులు కావు. ఒకవేళ రాక్షసులే యరుదెంతురనుకొమ్ము. ఖడ్గంబు నాయొద్దనేయున్నదిగదా. నీకు భయమేల?

సీత—మీరుండనుండగా నాకు భయమెందులకు?

రాము—(ఎదుటఁజూచి) అదిగో చూడుము! ఫలంబులకునరిగిన లక్ష్మణుం డంత తొంద రగాఁ బరుగెత్తుకొని వచ్చుచున్నాఁడేమిచెపుమా! అతనికేదైన హాని సంభవిం చియుండలేదుకదా!

సీత—అట్లెప్పుడును జరిగియుండదు.

లక్ష్మ—(అంత తొందరగా కరవాలముధరించియున్న లక్ష్మణుడు ప్రవేశించి వెనుకకు జూచుచు గోపముతో)

మ॥ ధరణీరాజ్యము నెల్లఁ గైకొని ము స్వాంతంబందు నూహింప కీ
కరణిన్ గానన మున్ వసింపఁగను నేఁడ్కన్ బంపి, యద్దానిచేఁ
బరితృప్తిన్ గనలేక రాఘవు నితఁ • డ్భంజింపఁగా నెంచితే
భరతా! రమ్ము ఖరాసిఁ బాసితి నిదే • ప్రాణంబులందీయుఁగన్.
తే॥ గీ॥ సోదరుని వధియించిన • సూను కాఁడ
టంచు నిందవచ్చిననునే • నందువాఁడ
పాపకృత్యంబు సేయు ఛాందసుని నెంచు
నీదుప్రాణముల్ దీసెద • నిక్కముగను.

ఓరీ! మహాపాతకవతీ! భరతా! ఎంతదుష్కార్యము చేయసాహసించితివిరా! కైకా మహాదేవి కిట్టితుచ్ఛమంత్రం బుపదేశించి, రాజ్యంబుస్వీకరించి, శ్రీరాముని నడవులపాలుఁ గావించి యంతటనూరకొనక నీయనఘుని పైకిఁ గయ్యంబున కరుదెంచి గుణకోత్రహంబుగూడఁ గట్టికొనఁ దలంచితివా! ఔరా! నీచమతీ! నీకిట్టి యుపదేశం బెవ్వరు చేసిరి. కానిమ్ము. ఇట్లు దుర్నీతిపరుండవై యరుదెంచుచున్న నీయంతం బిప్పుడే చూచి కైకను నపుత్రవతిగాఁ గావించెద.

రాము—శాంతహరా! పాపము శమించుఁగాక. పాపము శమించుఁగాక. (లక్ష్మణుని జూచి) ఏమిరా! లక్ష్మణా! దుర్నిరీక్షుఁడవై యుంటివేమి? ఇంతకోపమేల? ఎవ్వరిపై నాగ్రహపడుచుంటివి. అకారణంబుగ నాభరతుని నిట్లేల దూషించుచుంటివి. భరతుండు నీకొరుట లేడే. అతఁడేమి నాపైకి దండెత్తి వచ్చెనేమి? తమ్ముడా నీకేమైన గ్రహమేసోఁకెనో, పిచ్చియేపట్టెనో. ఇందుకే కనులం జెఱచి కోపంబుమాని యిట విశ్రమింపుము.

లక్ష్మ—అన్నయ్యా! నాకు గ్రహమూ సోఁకలేదు. పిచ్చియూ పట్టలేదు. నే నన్నది యంతయు సత్యమే! అదిగో చూడుఁడు. భరతుఁడు సైన్యసమేతుఁడై తమకద్దిరా యెగ్గునేయఁదలంచి వచ్చుచున్నాఁడు. అదెమీరు చూడక యీరీతిఁ బలుకుచున్నారు. అన్నా! భరతుఁడనగా నేమో యని తలంచితిని. దేవరకే హానికేయఁదలపెట్టెను. ఔరా! దుర్మార్గుఁడు. ఎంతసాహసము సేయనెంచెను. కానిమ్ము. సోదరా! ఇంక సంశయం బందవసరము లేదు.

తే॥ గీ॥ భక్తి నెల్లను నీరీతిఁ • బాండొలి
యన్నయను మాటఁ గూరత • మన్నుఁ గలిపి

నిన్ను సిలుగుల బెట్టంగ ♦ నెంచియుటకు
వచ్చినాతనిజంపుదు ♦ భవ్యచరిత.

ఇదే ధనుర్బాణంబులును, ఖడ్గంబును కరంబుల ధరించియున్నాఁడను. ఇంక యాజ్ఞనిచ్చి పంపుఁడు.

రాము—తమ్ముఁడా ! లక్ష్మణా ! శాంతించి యిటఁ గూర్చుండుము. సౌమిత్రీ ! నీవెంతయు నజ్ఞానాబ్ధిలోఁ బడితివిసుమా ! భరతుని యంతరంగంబు సెఱుంగనేరక యీరీతి వక్కాణించితివి. అతఁడు నాకెప్పుడును కీడుసేయఁ దలంచువాఁడుకాడు. నీకంటె నాయందాతఁ డెంతయో భక్తితాత్పర్యములు బూని సేవింపుచుండెడివాఁడు. అట్టిభరతుఁ డేమి నాకుఁ గీడుసేయఁదలఁచి మనకడ కరుదెంచుచేమి ? అనుజా ! నీమనసూహను మార్చుకొని సద్బుద్ధిలోనుండుము.

లక్ష్మ—భరతుఁడు వచ్చుట యసత్యమందురా యేమి ?

రాము—భరతుఁడు వచ్చుట సత్యమే. కాని యతఁ డెట్టిదుష్కృత్యమునైనఁ జేయుతలంపుతో వచ్చుచుండుటలేదు.

లక్ష్మ—అన్నయ్యా ! సమస్తంబును దెలిసిన నీవట్లన్నచో నేనేమనఁగలను. మనకెన్ని యాపదలు వచ్చుచుండినను మీగుణాత్మమ శాంతమును వీడలేదు. మీశాంతమే యిట్టి పెనుబాములుపడుటకుఁ గారణంబైనది. భరతుఁడు మిమ్ము దర్శించుటకు వచ్చుచున్నవాఁడేని తనతోఁగూడ నొకరిద్దరు సేవకులనుదప్ప యింతసైన్యంబేలతోడ్కొనిరావలెను?

రాము—తమ్ముఁడా ! వేయేల ! అతనియూహ యిట్లయియుండును. మనల నెట్లయిన బ్రతిమాలికొని యయోధ్యకుఁ దోడ్కొనిపోవలెనను తలంపుతో వచ్చుచుండును. అంతియకాని వేరొకదురభిప్రాయమును బూని వచ్చుచుండుట లేదు.

లక్ష్మ—మీవాక్యంబులకు వ్యతిరిక్తంబుగ నేను బ్రత్యుత్తరంబిచ్చువాఁడను గాను. ఆభరతుని రాకకు గారణంబిప్పుడే దేవరవారికి విశదంబగుఁగాక. (అనికూర్చుండును.)

[అంత వసిష్ఠమహామునితో భరతుఁడు ప్రవేశించుచున్నాఁడు]

వసి—(స్వగతము) ఈభరతుం డింతదూరంబు కడుశ్రమపడివచ్చెనుగాని విఫలమనోరథుండై మరల పాదుకంబున లేగవలసినదేయని తోఁచుచున్నది. నిరంతర సత్యవ్రతాచారపారీణుఁడును, జనకాజ్ఞాపరిపాలకుండును, సాధ్వీశ్వస్వయాళుఁడును

నగు శ్రీరామచంద్రుండు తాఁబూనినప్రతిజ్ఞకు భంగము గావించునా! అట్లెన్నఁటికిని బ్రవర్తింపఁడు.

భర—(వసిష్ఠునిఁజూచి) మునీంద్రా! ఆగుహుఁడు చెప్పినప్రదేశం బిదియేకదా.

వసి—అవును. అదిగో! ఎదుటఁజూడుము. ఆవృక్షచ్ఛాయను శ్రీరామ లక్ష్మణ సీత లాసీనులైయున్నారు. మనము సత్వరంబుగఁ జూతమురమ్ము.

భర—ఆహా! కాలమహిమ!

సీ॥ వరసౌధములయందు ♦ వసియించుపుణ్యుండు
వసియించుచున్నాఁడు ♦ వనములందు
హంసతూలికశయ్య ♦ నలరారుకసుభోగి
తనరుచుండెను నేఁడు ♦ దర్భశయ్య
మేలైనహారాళి ♦ మేనఁదాల్చెడివాఁడు
తాల్చుచున్నాఁడు రు♦ద్రాక్షమాల
పట్టుబట్టలనెప్డు ♦ గట్టుచుండెడిభోగి
కట్టుచుండెను నార ♦ బట్టలెలమి
తే॥ గీ॥ భక్తిమీరఁగనెప్పుడు ♦ పరిజనంబు
గొలువ ఠీవిమైఁదనరారు ♦ లలితచరితుఁ
డక్కటా భాగ్యములవీడి ♦ యడవులందుఁ
దనరుచున్నాఁడు నేఁడిదే ♦ ధాతవ్రాఁత.

జనకక్ష్మాధీశుని కనుంగుసుతయై, దశరథభూపాలునకుఁ బెద్దకోడలైన సీతామహాదేవి యిట్టి యిడుములబడుచున్నది? ఆహా! అగ్రజునిసేవింపుమఁ జరించుటకు లక్ష్మణుం డెంతపుణ్యంబాచరించెనో (ఇంచుకయూరకుండి) ఇంక నేనాలోచింపనేల? రామచంద్రుని చరణసన్నిధానంబుజేరి సమస్తంబును విన్నవించి యయోధ్యకుఁ దోడ్కొనిపోయెద. మునీంద్రా! రామచంద్రునకు జనకుని మరణవృత్తాంతంబును జెప్పుటకు నాకు నోరెట్లాడును. అయ్యో! నేనేమిసేయుదును.

వసి—వత్సా! భరతా! గతించినదానికి విచారించినబ్రయోజనమేమి? ఇంక శ్రీరాముని జూతమురమ్ము, (అని యిరువురును శ్రీరామ లక్ష్మణ సీతలను సమీపించుచున్నారు)

లక్ష్మ—(వసిష్ఠభరతులను జూచి రామునితో) అన్నయ్యా! వసిష్ఠమహామునీశ్వరసమే తుఁడై భరతుండు వచ్చుచున్నాడు.

రాము—ఏమీ! వశిష్ఠులవారుగూడ వచ్చుచుండిరా! అట్లయినచో మన మెదురుగఁ బోయి తోడ్కొనివత్తము. (అని యించుక నడచి వసిష్ఠ భరతులను జూచి) మునికులగరిష్ఠా! వసిష్ఠా! భవచ్చరణ పంకేరుహంబులకు సేవకుండగు రాముండిదే నమస్కరించుచున్నాఁడు.

లక్ష్మ—సకలలోకపూజితంబగు మీ పాదద్వయంబునకు లక్ష్మణుండిదే నమస్కారమొనర్చుచున్నాఁడు.

సీత—మహానీంద్రా! ఇదే నమస్కరించుచుంటి.

వసి—సీతారామలక్ష్మణులారా! మీరందఱును సుఖులైయుందురుగాక.

రాము—తమ్ముఁడా! భరతా!

తే॥ గీ॥ అడవులకు నేను వీరితో ♦ నరుగు దెంచు
నప్పు డీవు పురమున లే♦వంచు మదిని
నెంతయో గుందినాఁడను ♦ చింతచేత
జూడనైతి నిన్నంచు ♦ శుద్ధచరిత.

ఆసమయంబున నిన్నుఁ జూడనందులకెంతయో చింతించినాఁడను.

భర—సోదరా! అపాపపుకైక గర్భంబునఁ బుట్టి నేనుగూడ నిందకుఁ బాత్రుఁడనై మీకుఁ జెప్ప రానిదుఃఖంబు గూర్చినవాఁడనైతిఁగదా యని మిగుల శోకించుచుంటి.

రాము—తమ్ముఁడా! ఇందు కైకమ్మగారుగాని నీవుగాని నాకు దుఃఖము గూర్చినదేమున్నది. తండ్రిగారి సత్యంబుఁ గాపాడుట నాకు ముఖ్యమైన కార్యము గదా!

భర—అన్నయ్యా! సర్వము దెలిసిన నీకు నేనేమని విన్నవింపఁగలను. దురాత్మురాలగు నా తల్లి యట్టి వరంబులుకోరఁగ నే తండ్రిగారు ముందువెనుక లారయక యవి యొసంగిరి. అవి మీరు పాలింపఁదలంచి యుట్లరుదెంచిరి. దీనివలన మనకెంత ముప్పు వాటిల్లెనో దేవర యెఱుంగరైతిరి.

రాము—ఏమీ! మనకేమి ముప్పు వాటిల్లినది. భరతా! మనల నతిప్రియంబుతోఁ జూచెడి తండ్రిగారు క్షేమంబుగా నున్నారుకదా! మా గురుతల్లులును కుశలమే కదా.

భర—(కన్నులనీరు గార్చుచున్నాఁడు)

రాము—అయ్యో! ఇట్లు కన్నీరు గార్చెదవేల? కారణము చెప్పి సంతాపంబును దీర్చుతము.

భర—అన్నయా! చెప్పుటకు నాకు నోరాడకున్నది. (అని రాముని పాదంబులపైఁ బడుచున్నాఁడు)

రాము—అక్కటా! ఏమిది! అంతకంతకు విలపించెదవేల? తండ్రిగారి కేమియు సంభవించలేదుకదా. (వసిష్ఠునిజూచి) సకలమునిజనశ్రేష్ఠా! వసిష్ఠా!

తే॥ గీ॥ కన్నులనునశ్రుబిందువుల్ • గార్చుచుండె
కారణంబేమొకాని పల్కఁగ లేడు
దయవహించి నీవైన నను • దప్పకిపుడు
జెప్పి సంతాపమును దీర్ప • మొప్పఁగాంచు.

వసి—(రామునిజూచి) వత్సా! రాఘవేంద్రా! ఇంక నీయొద్ద దాఁచినందువలన నేమి ప్రయోజనమున్నది?

ఉ॥ నీవిటులేగు దేరఁగను • నీజనకుండు సమస్తసౌఖ్యమున్
బోవిడనాడి మౌనికుల • పుంగవుఁడిచ్చినశాపకారణం
బే విధియాట నీకొఱకు • నెంతయుఁ జింతిలి రామరామ! స
ద్భావచరిత్ర! పుత్ర యని • తద్దయుఁ గుందుచువీడె జీవముల్.

(రామ లక్ష్మణ సీతలు హా! యని మూర్ఛిల్లుచున్నారు)

రాము—(మూర్ఛిల్లిలేచి) హా! తండ్రీ! నిరంతరసత్యవ్రతాచారపారీణా! మమ్మువాసి దేవతాధామంబున కరిగితివా! అయ్యో! మాకేమిగతికల్పించితివి! హా! సుతవత్సలా! నీమరణంబునకు నేనేకదా కారణము.

మ॥ జనకా నీదగుసత్యవాక్యమును శీర్షంబందునందాల్చి యీ
వనిలోనుండఁగ రాఁగ మాకొఱకు నీ • భావంబునం బెంగచే
దనయా రాఘవ రామ యంచు ఘన చిం • తాక్రాంతచిత్తుండవై
ననువీరీతిని వీడిపోయితివె యన్నా! యేమిసేతుర్భువిన్.

తే॥ గీ॥ వనములకుమేము రథముపై • వచ్చునపుడు
రథమువెంబడివచ్చుచు • రామరామ

ఆఁపుమంచును బ్రతిమాల • నాఁపనైతి
నెంతపాపిష్ఠినో కదా • యెంచిచూడ.

తండ్రీ! ఇట్లగునని కలనైనం దలంపనైతి నే.

లక్ష్మ—హా! తండ్రీ! నేను నీపై నాగ్రహించితినని నీవిట్లు దేవతాధామంబు నలంకరించితివా!

సీత—హా! దశరథక్ష్మాపాలమూర్ధామణీ! మే మడవుల కరుదెంచుట యేకదా నీమరణంబునకుఁ గారణంబు.

వసి—కుమారులారా! గతించినదానికి మీరిట్లు చింతించినందువలన నేమిప్రయోజనమున్నది. ఇంకమీరు ముందుకర్తవ్యమాలోచింపుఁడు.

రాము—అయ్యా! గురువర్యా! అంతటిదయాపరుండగు మాజనకుం డస్తమింపఁగా మేమీ దుఃఖమునెట్లుభరింపఁగలము?

వసి—వత్సా! రాఘవా! సమస్తమును దెలిసిన నీకు నేను జెప్పవలసినదేమున్నది. మరణము ప్రతిజీవియునంకుట సహజమేకదా. ఇంకమీరు ధైర్యమునుదాల్చి చింత విడనాడుఁడు.

భర—(రామునిజూచి) అన్నయ్యా! ఈదుఃఖము మనందఱికిని సమానమే. నే నాపాపిష్ఠి కైకగర్భంబునఁబుట్టి మీకుఁగూడ నాగ్రహముదెప్పించి లోకనిందకు బాత్రుఁడైతి. మనల నతిగారాబంబునఁ బెంచిన తండ్రిగారు దివం బలంకరించిరి. మహాపాపాత్మురాలగు నాతల్లి యట్టివరంబులఁ గోరునని నేను మీపాదసాక్షిగ నెఱుంగను. ఆమె యట్టివరంబులు గోరినంతనే మీరిట్లరుదెంచిరి. మీరులేని యాసాకేతంబును నేను బాలింతునా! ఆరాజ్యలక్ష్మిని భరించుటకు నేను శక్తుండనగుదునా! కావున నాతల్లి యాచరించిన దోషంబును సైరించి నాయందుఁ గృపవహించి సాకేతంబున కేతెంచి రాజ్యంబును బాలింపుము మమ్మును బ్రజలను గాపాడుము.

రాము—తమ్ముఁడా! భరతా! కైకమ్మగారియం దావంతయు దోషంబులేదు. తండ్రిగారి సత్యంబు గాపాడుటకు నేనేతెంచితిని. అయ్యది పూర్తియగునంతవఱకును నేను సాకేతంబున కేతేను. అట్లేతెంచితినేని ధర్మవిరుద్ధంబగును. అసత్యమాడుటయు నధర్మకార్యం బాచరించుటయు సూర్యకులీనులకు నెవ్వరికిని దగదు. కావున నీవు చింతవిడిచి సాకేతంబునకు మరలి రాజ్యంబు బాలింపుచుండుము. వనవాసవత్సరంబులును గడచిన యనంతరము నేను సాకేతంబునకు వచ్చెదను.

భర—అన్నయ్యా! నీ వన్ని చెప్పినను సరే. నీవు లేని యీ సాకేతంబు జొచ్చుటకు నా మనంబు సమ్మతింపదు. కానిమ్ము. ఏమి సేయుదును. నీ చరణదాస్యము సేయుచు లక్ష్మణునితో పాటు నేనును వచ్చెదను గాని పురంబునకు మాత్రము మరలఁజాల.

రాము—తమ్ముఁడా! అంత సాహసంబు సేయఁదలంపకుము.

భర—సోదరా! అట్లయినచో నన్నేమి సేయుమందువు?

రాము—గురువరుల యానతి ప్రకారము సేయుము.

వసి—(భరతుని జూచి) భరతా! శ్రీరామచంద్రుండు వచించిన నిక్కంబు. అతఁడు పురికేతెంచుట యధర్మము. కావున నాతని పాదుకలను నీవు గైకొని వాటిని పీఠంబునందుంచి యాతని మారుగ నీవు రాజ్యంబు పాలింపుచుండుము. (రాముని జూచి) రాఘవేంద్రా! నీ పాదుకలను భరతున కొసంగుము.

రాము—(పాదుకలను భరతున కొసంగును)

భర—(స్వీకరించి) మహాప్రసాదము.

రాము—తే॥ గీ॥ ప్రజలబిడ్డలభాతి గా • పాపుచుండు
ధర్మమందున నిల్పి చి • త్తంబు నెపుడు
సత్యమే జయమని మాన • సంబునందు
గట్టిగా నమ్మి పాలించు • క్ష్మాతలమును.

ఇంక నీ వేగుము. గురువర్యా! ఇంక మాకు సెలవిప్పింపుఁడు. ఇచ్చటనుండి మేమును బయలుదేరి యొచ్చట నేని తగు కుటీరమును నిర్మించుకొని వసియింతుము.

వసి—మంచిది.

భర—అన్నయ్యా! ఆజ్ఞ నీయుము.

(అందఱును నిష్క్రమించుచున్నారు)

ఇది చతుర్థాంకము.

శ్రీ రామప్రవాసము.

పంచమాంకము.

[రంగము—పర్ణశాల]

[ప్రవేశము రాముఁడు, సీత.]

సీత—అబ్బా! ఇయ్యరణ్యంబంతయు భీకరరాక్షససంచారంబై యొప్పుచున్నది కదా. అన్నా! ఆమాయరక్కసి యొట్టిరూపుధరియించి మీకడ కరుదెంచెనో చూచితిరా! ఆశూర్పణఖకోరిక మీరు నిరాకరించితిరని మనల నేమియుఁ జేయదుకద. నాకదియే భయంబగుచున్నది.

రాము—తే॥ గీ॥ వలదువలదంచుఁ బలుకఁగా • వచ్చినావు
అసురసంచారమైనట్టి • యడవులందు
గనుభయంబునుఁబొందుచు • గాసిలుచుంటి
నిన్నుఁజూచినజాలియౌ • నీరజాక్షి.

రమణీ! ఆశూర్పణఖవలన మన కెట్టిభయంబును లేదు. సామవాక్యంబులనాడి లక్ష్మణుని కడకుఁ బంపితిని.

సీత—ఆమె రాక్షసిగాన నెట్టిమాయలుపన్నునో యని యట్లంటినిగాని నాకు భీతిచేత గాదు. దేవర సన్నిధినుండఁగా నాకేమిభీతి?

[తెరలో]

ఓరోరి! దుష్టనరుఁడా! ఎంతమోసకార్యము చేసితివిరా? కాముకబాధకులోనై నిన్ను జేరి యాచింపగాఁ గరుణబూనక నీతమ్మునిచే ముక్కుచెవులను గోయింతువా? కానిమ్ము. మిమ్ముందఱ నేటిచేయించెదనో చూడుము.

సీత—నాథా! ఆపలుకు లెవ్వరివి?

రాము—ఇప్పుడు మనకడకరుదెంచిన శూర్పణఖ పలుకులే. లక్ష్మణునికడకేగగా నాతఁడామాయరక్కసి ముక్కుచెవులను జక్కుచేసియుండును. (ఎదుటఁజూచి) అదుగో! లక్ష్మణుండే వచ్చుచున్నాఁడు.

లక్ష్మ—(ప్రవేశించి) అన్నయ్యా! ఇవిగో ఫలంబులు. (ఫలంబులు రామునిముందుఁ బెట్టుచున్నాఁడు)

రాము—తమ్ముఁడా! ఆమాయరక్కసి యగు శూర్పణఖ నీకడకరుదెంచెనా?

లక్ష్మ—సోదరా! ఏమిచెప్పుదును. అది నాకడ కరుదెంచినది.

కం॥ వినరానిభాషణంబుల
ననినందున సైఁపలేక ♦ యతికోపమునన్
వనితకు ముక్కుంజెవులను
ఘనముగ ఖండించినాను ♦ కారుణ్యనిధీ.

రాము—అన్నా! ఎంతసాహసము చేసితివి. స్త్రీయనియైనను దలంపవైతివే.

లక్ష్మ—అన్నయ్యా! ఆపె రాక్షసిగాన నట్లాచరించితిని.

[తెరలో]

తే॥ గీ॥ దైత్యవంశనాథునకు సోదరియటంచు
నైనఁదలఁపక యీరీతి ♦ నతివముక్కు
చెవుల మర్మదంబున జక్కుఁజేసినట్టి
నరులసైరించుట యిదేటి ♦ న్యాయమయ్య?

ఇప్పుడాశూర్పణఖపలుకులు విని రావణుండెంతయాగ్రహపడునో. అమర్త్యులను వధింపలేదని మనపై నెంతకోపించునో. ఇప్పుడైనను నానీచమర్త్యులకు రాక్షసబలంబన నేమో తెలుపుఁడు.

రాము—తమ్ముఁడా! వింటివా! ఆశూర్పణఖ ముక్కుచెవులను గోసినామనుకోపంబునం గాంబోలు మనపైకి నెవ్వరో ముగ్గురక్కసులు దాడివెడలి వచ్చుచున్నారు.

లక్ష్మ—అన్నయ్యా! రానిమ్ము. ఆరాక్షసులకు మద్బాణచవిం జూపించెద.

[తెరలో]

శా॥ ఓరా భీతియొకింతలేకయిటు నుద్యద్బాహుశౌర్యంబుతో
నా[illegible]తచెల్లెలంచు ననుచున్ ♦ భావంబులోఁజూడకా

హా ! రాముండఁట వానితమ్ముఁడట సంహర్త్వ యామెనుంగొట్టగా
నేరీతిన్ ఖరుఁడూరకుండునికఁ దా నెంతే విశిక్షింపకన్.

రాము — తమ్ముఁడా ! వింటివా ! ఎవఁడో ఖరుండఁట. మనలను శిక్షింపక యూరకుండఁడఁట. ఆరక్కసుఁ డిప్డు మనపైకి వచ్చుచున్నట్లున్నది. రానిమ్ము. ఆతనిబలం బెట్టిదో చూతము. (సీతంజూచి) రమణీ ! రక్కసులు వచ్చుచున్నట్లున్నారు. నీవు లోపలికేగుము. మేము వారి నెదిరించి వారినందఱను దూలింపవలయును.

సీత — నాథా ! రాక్షసులన్న నాకు భయంబగుచున్నది. దేవర యెట్లు పోరాడుదురో ! అతిజాగరూకులై వర్తింపుఁడు.

రాము — రమణీ ! ఆవిషయమై నీవేమియు భయంబందవలదు. చతుర్దశభువనంబులను నొక్కపెట్టున నెత్తివచ్చినను నీరాముండు రణంబున భీతిల్లువాఁడు కాఁడు. ఇంక నీవుమాత్రము భీతినొందక లోపలికేగుము.

సీత — దేవర యాజ్ఞాప్రకార మాచరించుచున్నాను. (అని లోపలికేగుచున్నది)

రాము — తమ్ముఁడా ! నీవుమాత్రము జాగరూకుఁడవై యుండుము.

లక్ష్మ — అన్నయ్యా ! ఆమ్మొక్కడిరక్కసులకు నేనా భీతిల్లువాఁడను !

(తెరలోఁ గలకలము)

రాము — అదిగో రక్కసులు వచ్చుచున్నారు.

[ఖరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

ఖరు — (రామలక్ష్మణులఁజూచి) ఓరోరీ ! నీచమర్త్యులార ! రాక్షసపరిపాలితంబగు నీవనంబును బ్రవేశించి నివసించుటయే గాక మారాక్షసులపై మీదర్పంబుఁ జూపింపఁ దలంచితిరా ! మా కాగ్రహము దెప్పించి మీ రొక్కత్రుటికాలంబు భూమిపై మనఁగలరే. ఔరా ! ఎంతసాహసము ! లంకానాథుని చెల్లెలనియైనను భావింపక శూర్పణఖ ముక్కుచెవులను గోయసాహసించితిరికా. కానిండు. ఇంక మీ రెందుబోఁగలరు. మిమ్మిరువుర నొక్కపెట్టున నాశరంబులకు బలియిచ్చెద. కాచికొనుఁడు.

రాము — ఓరీ ! తుచ్ఛరాక్షసా ! నీభీకరాకారంబునకును, నీయట్టహాసంబునకును, నీవలుకులకును నిచ్చట భీతిల్లువారెవ్వరును లేరు. చతుర్దశభువనంబులను నొక్కపెట్టున నెత్తివచ్చినను జడియువాఁడఁ గాను. రాక్షసులనెల్ల వధించి లోకంబెల్ల

నా గాత్రసంబు గావింపఁ గంకణంబు ధరించితిమి. కన్నును మిన్నును గానక మమ్మె జెనకవచ్చిన నీకాయువు పూర్తియైనదని భావింపుము.

ఖరు—ఓహోహో! ఏమిది!

తే॥ గీ॥ నరులు మీరు దలంపగా ♦ నరులఁ దినెడి
వారలము మేము తలఁపఁగా ♦ భళిర! మమ్ము
జంపువారలె మీరలు ♦ శౌర్యమునను
నెవ్వరైన నను విన్నను ♦ నవ్వి పోరె.

లక్ష్మ—ఓరీ! హాహా! రాక్షసులతోటి పోరాటము మాకు క్రొత్త గాదు.

తే॥ గీ॥ గొంచి పెట్టినదాదిగా ♦ కుతలమందుఁ
జంపుచుంటిమి యసురల ♦ శౌర్యమేర్చి
తాటకిని జంపుట సుబాహు ♦ దర్పమడఁచు
టాదిగాఁగల కార్యంబు ♦ లరయుమయ్య.

రాము—ఉ॥ మాటలతోడ నేమిపని ♦ మానవులంచు నెంచఁబోకు నీ
పోటుతనంబుఁ జూపుమిఁక ♦ పూర్ణ భుజావిభవప్రసిద్ధిగన్
నాటగనేయువాఁడనిదె ♦ నవ్యశరంబులదర్పమేర్చి నీ
పోటుతనంబు దూల్చెదను ♦ పో! సురవైరులు గుందగన్ దృటిన్.

ఖరు—మిమ్మింతవఱకును జెండాడక యుపేక్ష సేసి యూరకొనుట నాదియే లోపము. ఏమీ! మీరలు నా పోటుతనంబు దూల్పఁదగిన సమర్థులా! ఏదీ! చూతము. మీ శౌర్యపరాక్రమంబు లెట్టివో యించుక చూపుఁడు.

రాము—దుష్టరాక్షసాధమా! నా శౌర్యపరాక్రమంబులు గనుంగొనుటకు నీ వెంతవాఁడవురా! ఇదిగో! ఈశరంబును గాచికొమ్ము. (అని శరంబును బ్రయోగించుచున్నాఁడు)

దూషణుఁడు—(ప్రవేశించి) ఓయీ! ఖరా!

మ॥ నరులన్ జంపఁగ నింత జాగుదగునే ♦ నవ్యాస్త్రశస్త్రంబులన్
ధరణిం గూల్పఁగ రాదె యిప్పుడె మహా ♦ దర్పంబు జూపించుచున్

సురలోకేశ్వరవైరి సోదరినటుల్ ♦ సొక్కించియున్నట్టి యీ
దురహంకారులఁగూల్చి రావణుని సంతోషాబ్ధిలోఁ దేల్పుఁడీ.

(రామలక్ష్మణులఁజూచి) ఓరీ! నీచమర్త్యులారా! మాయెదుటఁబడి యింక మీరెందుబోఁ గలరు. రాక్షసులతోఁ జెలగాటలాడఁదలంచితిరా! మాపరాక్రమం బెట్టిదో చూచెదరుగాక. (అని శరంబును బ్రయోగించుచున్నాఁడు)

రాము—అనురాధములారా! మాకు మీరు భీతిల్లితిరేని యింకనలసిన రాక్షసులను సాయము తెచ్చికొనుఁడు.

దూష—మిమ్ముఁగూల్చుటకు నాలో నొక్కఁడు చాలఁడా! ఎంతమంది రక్కసులు కావలెను.

లక్ష్మ—వృథాసంభాషణంబులో నేమి ప్రయోజనంబున్నది? మీప్రాణంబులను దీయుటకు మాశరంబులు కూడ మమ్ము గడుతొందరపెట్టుచున్నవి.

ఖరు—మాకును నట్లేయున్నది. ఇదిగో! మేము సంసిద్ధులమై యుంటిమి.

[ఖరుఁడును రాముఁడును యుద్ధంబుసలుపుచున్నారు.]

రాము—(శరమును జేఁబూని) ఓరీ! ఖరా! ఈశరంబు నిన్నుఁ దప్పక నంతంబు నొందింపఁగలదు. (అని బాణంబును బ్రయోగించుచున్నాఁడు. ఖరుఁడు నేలఁ గూలుచున్నాఁడు)

దూష—

మ॥ ఖరునారాచపరంపరన్ హతునిగా ♦ గావింపగా నేను, సం
గరరంగంబునువీడి యేగుదనుచున్ ♦ గాంక్షింపగాఁబోకు ము
ద్ధురతన్ మిమ్ముల క్రూరబాణములచే ♦ దున్మాడి లంకేశ్వరున్
సోదరిన్ సంతసవార్ధిమంచెదను నిశ్చో! గాచికొండీయిఁకన్.

ఖరుఁడు నేలఁగూలినయంతనే నేను భీతిఁజెంది పాఱిపోవుదునని తలంచితిరే మీరు? ఆ త్రైస్నఁటికిని భావింపకుఁడు. మీయంతంబుఁ జూచితీరెదను.

రాము—తే॥ గీ॥ ప్రేలిప్రేలి తుదకు నట్లు ♦ గూలినాఁడు
ఖరుఁడు; నీదుహితుం డట్టి ♦ గతియునీకు

బ్రాస్త్రమా నిష్ఠెమాదుమీ । బవగమందు
నేటికీన్వృథాపలుకులు । హీనచరిత.

దూష—అవును నిజమే. వృథాసంభాషణంబుతో నేమి ప్రయోజనంబున్నది. ఇదిగో శరములు విడుచుచున్నాఁడ. కాచికొమ్ము.

[ఇరువురును గర్యంబు సేయుచున్నారు దూషణుఁడు నేలంగూలుచున్నాఁడు.]

రాము—తమ్ముఁడా! ఇక్కడ కీయిరువురును గూలిరి. అదుగో వీరిమరణంబు జూచి త్రిశిరఖరులు పరాక్రమంబున విజృంభించి మనపైకి వచ్చుచున్నారు. వారి కిఁగూడ మన బాణపవిం జూపింతము. రమ్ము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

(రంగము:—మారీచాశ్రమము)

[ప్రవేశము—రావణుఁడు—మారీచుఁడు]

మారీ—దేవా! లంకేశ్వరా! నీ వేదియో గొప్పకార్యమును జేయఁదలంచి యీరీతి నింత తొందరగా వచ్చితివని నే నూహించుచున్నాను. అది నిజమయ్యె యుండునా!

రావ—మారీచా! నీకుఁ దెలియని దేముండును. నిశ్చయముగా నీవూహించినట్లు నే నొక ఘనకార్యమును జేయఁదలంచి నీసహాయమును గోరియే యిట్లు వచ్చితిని.

మారీ—నీకు సహాయంబాచరించుటకు నే నెంతవాఁడను. నాయందుండు వాత్సల్యముచే నీవట్లు వక్కాణింతువు.

రావ—మారీచా! నే నెప్పుడైనను నసత్యమాడితినా! నా రాక ముఖ్యముగా నీకడకే. నీసహాయంబును గోరియే వచ్చితిని. ఇది నిశ్చయము

మారీ—లంకేశ్వరునకు సహాయంబాచరించునంతటి పుణ్యము నేను నోఁచికొంటినా! అందులకు నేను సమర్థుండ నగుదునో కానోయని సందియంబందుచున్నాఁడ.

రావ—నీవు నిజముగా నాయందుఁ గృపవహించి చేయఁదలంచినచో చేయఁగలవు. అందుకు సందియం బేమియు లేదు.

మారీ—అట్లయినచో నాకార్యమును దయఁబూని సెలవిమ్ము.

రావ—చెప్పుట కేమున్నది. అంతయు నీవెఱింగియేయుందువు. ఎవరో రాముఁడఁట. జాయాసహితుండై తమ్ముఁడు వెంటరా నరణ్యంబుల కేతెంచి దండకాటవిని వసియించుచుండెనఁట. ఆనీచమర్త్యులు మదోన్మత్తులై నాచెలియలి ముక్కుసెవులను జక్కఁజేసిరి.

మారీ—(భయమునభినయించును)

రావ—ఏమి! శరీరంబట్లువణఁకుచున్నది ?

మారీ—ఏమియు లేదు. చెప్పుము.

రావ—నే నిప్పు డెట్లయినను నారామలక్ష్మణులను వంచించి యారాముని భార్యను లంకాపురంబునకుఁ జేర్పఁదలంచి యిచ్చటికి వచ్చితి. ఇందు నీవు నాకుఁ దగినసహాయంబాచరింపవలయును.

మారీ—దైత్యేశ్వరా! నేను జెప్పుపలుకులను సావధానచిత్తుండవై యాలించి పిదప నీ యిచ్చవచ్చినట్లు సేయుము. ఆరాముని సంగతి నాకు సంపూర్ణముగఁ దెలియును. దైత్యకృత్యంబుల నొనర్చుటమాని నేనిట్లు తపోవృత్తిం బ్రవేశించుటకు రాముఁడే కారణము. రాముండన్న నీవు సామాన్యమర్త్యునిగాఁ దలంచితివి కాఁబోలు. అతఁడు కడుబాల్యంబునందే తాటకిని వధించి విశ్వామిత్రయాగంబును రక్షించినాఁడు. ఆసమయంబునందు నేనును సుబాహుండును యజ్ఞంబు ధ్వంసంబు సేయఁబోవ రాముండు పరాక్రమంబేర్చి సుబాహుంగూల్చి నాపై బాణంబు ప్రయోగింప నాబాణవేగంబునకు నేను సముద్రతీరంబునఁ బడితి. నాటంగోలె నాకు రామునిదలంచుకొన్న మనంబున భయంబు జనించి రాముండే నా యెదుటకు వచ్చినట్లు తోఁచుచుండును. అప్పటినుండియు నేనట్టి క్రూరకృత్యంబులను జేయక తపోవృత్తిం బ్రవేశించితిని. రాక్షసేశ్వరా! నా పలుకు లాలింపుము. రాముండన మహాపురుషుండు. విష్ణ్వంశసంభూతుండని వినియున్నవాఁడ. అకారణంబుగ నాతనిజాయ నపహరింపఁదలఁచుట నీబోటిబ్రహ్మజ్ఞునకుఁ బాటికాదు. సమస్తధర్మాధర్మంబులను నీకుఁ దెలిసియేయున్నవి. నేను వేరుగఁ జెప్పనక్కరలేదు. అతఁడు నీ కెట్టియపకారంబును నాచరించియుండలేదు. అట్టిచో నీవాతని కకారణంబుగఁ గీడు సేయుట యేటిన్యాయము. అతని మహిమంబును, నస్త్రవిద్యాపాటవంబును, శౌర్యపరాక్రమంబును నాకుఁ దెలియును గాని నీ కేమి తెలియును. కావున నో దశకంఠా! వేయేల నీవాతని తెరువునకుఁ బోవక లంకాపురంబునకు మరలుటయే నాయభిప్రాయము.

తే॥ గీ॥ మాయరక్కసుఁ డెవఁడైన ♦ మనల మోస
పుచ్చఁగఁదలంచి యిట్టిరూ♦పునుధరించె
నంచు భావంబునందున ♦ నెంచువాఁడ
నన్న! రాఘవా యిప్పుడీ ♦ వరుగవలదు.

రాము — తమ్ముఁడా! నీవావిషయమునం దేమియు సందియంబందవలదు.

తే॥ గీ॥ హరిణమైనఁ జో వేఁబట్టి ♦ యరుగుదెంతు
మాయరక్కసుఁడైనఁ జో ♦ మదమడంతు
నేదియైనను భయమంద♦నేల మనకు
సందియంబును వీడుమీ ♦ డెందమందు.

కావున నీవు సందియంబందక యీమెను జాగరూకతతోఁ గాపాడుచుండుము. నేనిదే పోయివచ్చెదను.

సీత — నాథా! శీఘ్రంబుగ రావలెనుసుఁడీ!

రాము — రమణీ! దొరకెనేని యాహరిణంబును జీవంబులతోఁ దెచ్చియిచ్చెదను. లేదేని దానిచర్మంబైనను దెచ్చియిచ్చెదను. నీవుమాత్రము జాగ్రత్తతో నుండుము.

(నిష్క్రమించుచున్నాఁడు)

సీత — మఱఁదీ! లక్ష్మణా! లేడినిజూచినప్పు డున్నయుత్సాహ మిప్పుడు లేకున్నది. మీయన్నగారి నేల హరిణంబును బట్టితెమ్మనిపంపితినా యని సందియంబందుచుంటి.

లక్ష్మ — తల్లీ! నీవాయననుగూర్చి యేమియు సందియంబందవలదు. ఆయన యేవిధంబయిన భయంబును జెందువాఁడుకాఁడు.

సీత — అదియేమికారణమోకాని నామనంబున భయంబు జనించుచున్నది. అన్నా! ఆలేడికై నేనేల మీయన్నగారిని బంపితిని?

లక్ష్మ — నాసోదరునివిషయమై నీవేమియు భయంబందవలదు. అతఁ డింకొకత్రుటికాలంబులోనే హరిణంబును బట్టితెచ్చి నీకీయఁగలఁడు. ధైర్యమును బూనియుండుము.

సీత — నాకు లేడియక్కఱలేదు. ఆయన కంటఁబడిన నదియే చాలును.

[తెరలో]

హా! లక్ష్మణా! సీతా!

సీత—(భయము నభినయించుచు) లక్ష్మణా! నాకు మిగుల భయంబగుచున్నది. శరీరంబు గంపమెత్తుచున్నది. మీయన్నగారి కేదియో యాపద వాటిల్లగా నాయనయే యీరీతి మనలంగూర్చి పిలిచియుండును. అయ్యో! నే నింకొకత్రుటికాలంబైనను దాళఁజాల. కావున నీవతిశీఘ్రంబుగఁ బోయి రాముని వార్త నారసిరమ్ము. పొమ్ము. జాగుసేయకుము.

లక్ష్మ—తల్లీ! అయ్యది నాసోదరునిరవంబు గాదు. చతుర్దశభువనంబులును నొక్కపెట్టున నెత్తివచ్చినను భీతిల్లువాఁడు కాఁడు. ఎవఁడో మాయగక్కనుఁడు మనల వంచింపఁదలంచి యీరీతి నఱచినాఁడు. రామునందు నీవిధముగునవానియు సంభవింపదు. నావాక్యంబులను నమ్మి నీవు చింతను బోవిడనాడి ధైర్యమును వహించి నాయన్నరాక కెదురుచూచుచుండుము.

సీత.—లక్ష్మణా! నీవు సహజధైర్యశాలివియును వీరపురుషుండవును గనుక ధైర్యమువహించి యూరకొందువు. అబలనగు నేనట్లూరకోఁగలనా! నీ వెన్ని ధైర్యవాక్యంబులను బలికినను సరే. నామనంబుమాత్రం బాగక యున్నది. నానాథున కేదియో కీడు వాటిల్లియుండును. లేనిచో నిట్టికేక యేల వినఁబడును. ఏమైననుసరే. నీవతిత్వరితంబున వేగి నానాథునిజాడ నారసిరమ్ము. పొమ్ము.

లక్ష్మ—అమ్మా! నీకిదియేమివెఱ్ఱి? నాయన్న కాపద వాటిల్లినచో సూర్యచంద్రులింక గతులుదప్పరా! భూమ్యాకాశంబు లేకమైపోవా! అది రాముని రవంబు గాదని నేను యమ్మాటికిని ధైర్యంబుగఁ జెప్పఁగలను. నీ వేమియుఁ జింతనొందవలదు. నా సోదరుఁ డరుదెంచువఱకును నిన్నతి జాగరూకతతోఁ గాపాడుచు నిన్ను వీడవలదని నాకాజ్ఞనొసంగినాఁడు. అట్టియెడల నిన్నిట్టి నట్టడవిని నెట్టువిడనాడి యేగఁగలను. క్రూరమృగసత్త్వంబులను జూచి నీవు భయంబందకుందువా! తల్లీ! నామాటలను లాలించి ధైర్యంబును బూనియుండుము.

సీత—లక్ష్మణా! నామనంబున ధైర్యము నిల్వకయున్నది. కావున సత్వరంబుగ నాథుని వార్త నారసిరమ్మని యెంతచెప్పినను గదలకుంటివే, అన్న కాపదవాటిల్లగాఁ జూచి యూరకొందువా! నీకు జాలిలేదా. ఇదియేనా నీకు నీయన్నయందున్న భక్తి. ఇన్నిదినంబులనుండియును నీనక్కవినయంబులను జూచి మోసపోయిన

కోసపోవుచుండెను. ఔరా! ఎంతకృతఘ్నుండవైతివి. ఇట్టివాఁడ వగుదువని యెన్నఁడును దలంపనైతి నే. నీవిధంబు జూడఁగా నన్నుచేటుగోరియున్నట్లు దోఁచుచున్నది. ఓరీ! పాతకీ! ఇన్నిదినంబులనుండియును నిన్ను మన్నించుట పాముపకుఁ బాలువోసి పెంచినవిధం బయ్యెను గదా. ఔరా! ఎంతసాహసము సేయఁదలంచితివి. అన్న నావలకుఁబంపి నీవు నాకడ నుండఁదలంచితివా!

లక్ష్మ—హరహరా! (అని చెవులుమూసికొని స్వగతము) అక్కటా! ఈమె యిట్లుగా భాషించినది. ఇప్పు డేమిసేయుదును. ఈమెను విడిచి యేగితినేని యేల యొంటరిగ విడిచివచ్చితివని యన్నయుం డాగ్రహించు నేమో. పోకయుంటినేని యీమెదుర్భాషలు భరింపశక్యముగాదు. ఇందుల కేమిసేయుదును. (ఆలోచించి) అన్నచేనచ్చు చీవాట్లను బడవచ్చునుగాని యీమె కఠినభాషణంబుల మాత్రము వినఁజాలను. ఏమైననుసరే పోయెదను. (ప్రకాశముగా) తల్లీ! సీతామహాదేవీ! ఎంతమాటపలికితివి. ముందువెనుక లారయక యిట్లుపలుకుట నీవంటి సాధ్వీమణికిఁ దగునా! ఇన్నిదినంబులనుండియును మీకడ భక్తివిశ్వాసంబులతో మెలంగుచుండిన నాప్రవర్తనంబు నరయఁజాలక యిటంటివని యెంతయుఁ జింతించుచుంటి. అమ్మా! రామునివార్తనారయ నే నేగితినేని నీ కేమిహానివాటిల్లునో. ఒంటరిగ నుండఁగలవో లేకోయని యట్లాటిఁగాని మరియొండుకారణంబు గాదు. నామనం బెప్పుడును నిష్కళంకమై యొప్పుచుండునని నిరంతరంబును నీపాదంతంబున నమ్ముము. తల్లీ! ఇంక నే నాలసింపను. భవదాజ్ఞను మాఱి పైధర యిదే రామునికడ నారయ నేగుచున్నాఁడ. నీవుమాత్ర మతిజాగరూకత నుండుము. (నిష్క్రమించుచున్నాఁడు)

సీత—(స్వగతము) అన్నిమాటలాడినఁగాని లక్ష్మణుండు కదలినాడుకాఁడు. అమ్మయ్యా! ఇప్పటికి నాకుఁ గొంతధైర్యము కలిగినది. లక్ష్మణుండు నానాథునివార్త దప్పక యారసిరాఁగలఁడు. (ఇంచుకయోఁగకుండి) ఏమోకాని కుడికన్నును గుడిభుజంబును నదరుచున్నవి. ఏమికీడు నాథునకు వాటిల్లెనో తెలియకున్నది. అయ్యో! మనంబంతయును డోలాయమానమైనదే. అడుగులచప్పుడు వినవచ్చుచున్నది. ఎవరో వచ్చుచున్నట్లున్నది.

[సన్యాసివేషధరుఁడై రావణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

రావ—(సీతంజూచి) శూర్పణఖచెప్పిన పర్ణశాల యిదియే. అదిగో! ఆమెచెప్పిన కాంతకూడ నదియే. శూర్పణఖచెప్పిన చక్కఁదనంబులన్నియును నీమెయందుఁ జూడఁ

గట్టుచున్నవి. ఇంక నే నాలోచింప నేల. మారీచుఁడు పన్నినమాయలో రామ లక్ష్మణులిరువురును బడిరికదా. వారు తిరిగి పర్ణశాలకు రాకపూర్వమే నే నీ యింతిని లంకాపురంబునకుఁ జేర్చవలయును. ఆలసించినచో మోసము సంభవింపఁగలదు. కావున నేనింక నీమెం జేరెద. (సీతను సమీపించి) భవతిభిక్షాం దేహి.

సీత—(రావణునిఁజూచి) మహాత్మా! మీపాదకమలంబులకు నమస్కరించుచున్నాను. మీరెంతో నిరంతరమహాతపోగరిష్ఠులగు మునీంద్రులవలె నున్నవారు. నాయందు కృప యుంచి యీయాసనంబున దయచేయుఁడు. మన్నాథుం డనుజసమేతుఁడై యేతెంచి మీకుఁ బూజలు దప్పఁగలఁడు. (యుచితాసనంబును జూపుచున్నది)

రావ—రమణీ! దయారసంబును జిమ్ముచున్న నీవాక్యంబుల కెంతయో సంతసించితిని. నారీ! నీ వెవ్వతెవు. నీపతి యెవ్వఁడు. ఇట్లేకతంబ నిమ్మహారణ్యంబున నుంటివేమి?

సీత—మునీంద్రా! అయోధ్యాపురాధీశ్వరుండగు దశరథచక్రవర్తికిఁ బెద్దకోడలను. రామచంద్రునకు భార్యను. మన్నాథుండు తనతండ్రి సత్యవాక్యంబును బాలింప నెంచి యరణ్యంబులఁ బదునాల్గువత్సరంబులు వసింపఁ దమ్మునితోఁ గూడ నరుదెంచియున్నాఁడు. నన్ను సీతయందురు. మునివర్యా! తమరెచ్చో నివసింపుచుందురు. తమనామధేయం బెయ్యది? వినఁదగుదునేని దయఁబూని సెలవీయుఁడు.

రావ—నీసంగతియంతయు వినినపిదప నాసంగతి దెలుపకయుండుట భావ్యముగాదు. రమణీ వినుము. పులస్త్యబ్రహ్మమనుమండగు విశ్రవసునకుఁ గైకసియందుఁ బ్రాదుర్భవించినాఁడ. లంకాపురంబున దేవతలెల్ల భయంబందఁ బాలింపుచుందు. రావణాభిధానంబునఁ దనరుచుందు.

సీత—(భయమునభినయించుచుఁ దనలో) అక్కటా! మోసము. వీఁడు లోకకంటకుఁడైన దైత్యుండు సన్యాసివేషధరుండై నాకడకు జేరినాఁడు. వీఁడు నన్నిప్పు డేమిసేయునోకదా! అయ్యో! ఏమియుఁ దోఁచకున్నది.

రావ—తరుణీమణీ! భయమందుచు నాలోచించుచుంటివేమి. లోకకంటకుఁడగు నీ దైత్యుండు సన్యాసివేషధరుఁడై నీకడకు జేరెననియా! ఇందుంగూర్చి నీవేమియు భయంబందవలదు. నేనిట్లేతెంచుటకు నీసౌందర్యమే కారణము. నన్నుంగూర్చి నీ వావంతయును భయంబందవలదు. నీసౌందర్యంబునుగూర్చి నాలోచించుచు భూ

ర్పణఖవలన విని నీయందు వ్యామోహంబు జిక్కుటంజేసి నిన్ను లంకాపురంబునకుఁ దోడ్కొనిపోఁదలంచి వచ్చితి. ఇట్టి ఘోరారణ్యంబులయందు నెండకోర్చుచు వానకుఁ దడియుచు నాహీననరునితో నీవేమిసౌఖ్యంబు లందుదువు. ఈనార చీరలు గట్టుటేమి! నీసుకుమారశరీరంబును నీరీతి గాసిల్లఁజేయుటేమి! నీయునికి నాకెంతయు బాగుండలేదు. సతీమణీ! నేయేల నాతోఁగూడ లంకాపురంబున కరుదెంచుము. నిన్ను రాజ్యమహిషిగాఁ జేసెద. అనేకవేల దాసీజనంబులు నిన్ను నిరంతరంబును భక్తితో సేవింపుచుందురు. అదిగో రథం బచ్చట నేయు న్నది. దాని నెక్కుము.

సీత —(స్వగతము) అన్నా! లక్ష్మణుం డెంతచెప్పెనో యంతయు జరిగెనే! కురంగం బును దేఁబోయిన నాథుండుగాని, యాతనిజాడ నరయఁబోయిన లక్ష్మణుండు గాని యింతవఱకును రారైరి. ఈముక్కిడిరక్కసుఁడు నన్ను లంకాపురంబున కుఁ గొనిపోఁదలంపున వచ్చెనఁట. ఇప్పట్టున నానాథుండుగాని లక్ష్మణుండుగాని యరుదెంచినచో బాగుండునుగదా. అయ్యో! నేనాభాగ్యమును నోఁచితినా! అక్కటా! ఈయసురనాశంబదియని బ్రహ్మ నానొసట వ్రాసెను గాఁబోలు. అయ్యో! ఇప్పుడు నేనేమిసేయుదు. ఇతని కేమిచెప్పిన నేమిచేయునో. అయి నను సామవాక్యంబులచే నిట్లు చెప్పెద. (ప్రకాశముగా) లంకేశ్వరా! నీవు సమస్తశాస్త్రంబులును జదివినవాఁడవు. బ్రహ్మవేత్తవు. అట్టిచోఁ బరదారను హరింపఁ దలంచుట నీబోటి వానికిఁ దగదు. రామచంద్రునిదప్ప నన్యపురుషుని మనంబునఁ గలయందైనను దలంతును. మహారణ్యంబులలో నుండినను నాథుని చెంగ టనుండుటంజేసి సౌధములయందు వసియించుచున్నదానికంటెను నెక్కుడుసౌ ఖ్యముగ నుందును. నీభాగ్యంబును, నీవిభవంబును దృణప్రాయము. శ్రీరామ చంద్రుని సామర్థ్యంబును, మహిమంబును నెఱుంగక నీవిట్లు నన్నపేక్షించి వ చ్చితివి. ఇది యాతం డెఱింగెనేని నిన్ను బుత్రమిత్రభృత్యాదివర్గంబుతో నే లపైఁ గూల్పఁగలఁడు. కావున నోరాక్షసేశ్వరా! నీకు నాయందుఁబుట్టిన దుర్బు ద్ధిని మరలించుకొని వచ్చినత్రోవంబట్టి లంక కేగుము.

రావ—సద్గుణవ్రాతా! సీత! పరదారలను హరించుట రాక్షసులకుఁ బుట్టుకతోడవచ్చిన బుద్ధి. ఎట్లయినను నిన్ను లంకకుఁ జేర్పఁదలఁచియే వచ్చితిని. రామచంద్రుండు నన్నేమియు నేయఁడని నీవన్నవాక్యంబులకు భీతిల్లి నేను మరలువాఁడనుగాను. నేనుబ్రహ్మవరప్రతిష్ఠను దిక్పాలకు త్రిమూర్తులకైనను దరంబుగాదు.

సీ—(తనలో) అన్నా! ఈరక్కసుఁడు నన్ను గొనిపోవుటయందే కృతనిశ్చయుఁడై వచ్చినాఁడు. ఇప్పుడు నాకడ్డుపడువా రెవ్వరు! అన్నా! లక్ష్మణా! నిన్ను నిష్కారణంబుగఁ దూలనాడి పంపితిని. నీవైన నున్నచో నీతుచ్ఛుని దునిమి న[illegible]ంతువుకదా. అయ్యో! ప్రాణనాథా! రఘునాథా! సత్వరంబుగ రమ్ము. నీచదానవు బారిపడనున్న నన్ను రక్షింపుము. (ప్రకాశముగా) ఓయీ దానవనాథా! లోకంబులు బెగ్గిల శౌర్యపరాక్రమంబున లంక నేలుచుంటివంటివి. పతి చెంగటలేక యొంటరిగనున్న నన్ను దస్కరించి గొనిపోవనెంచుట నీకేటిశౌర్యగుణము. నానాథుం డరుదెంచునంతకును నొక్కత్రుటికాలం బిచ్చుట నుండుము. నాభర్త శౌర్యపరాక్రమంబులు నీకుఁ దెలియఁగలవు. దొంగవలె నీరీతి వచ్చి యేమేమియో ప్రేలసాగితివి. పరనారుల హరించుటకేనా బ్రహ్మ లంకాపురంబును నీపాలుఁ జేసెను. ఇంతటనైనను నీబుద్ధిని మార్చుకొని వచ్చినతో) వంజనుము.

రా—నీవనెడి భాషణంబులన్నియు నాకమృతతుల్యంబులై యొప్పుచున్నవి. నీవు నానిజరూపంబును జూచితివేని నాకోరికదీర్చెదవని నాయభిప్రాయము. ఇదే నానిజరూపంబును జూడుము. (రావణుని నిజరూపంబును జూపుచున్నాఁడు)

—హా! రామా! రామా! లక్ష్మణా! (అని మూర్ఛిల్లుచున్నది)

రా—ఇంక నేనాలసింపరాదు. ఈమెను నెమ్మదిగా రథముపైఁ బెట్టుకొని సత్వరమ్ముగ లంకం జేరెద. (మట్టిగడ్డతో సీతనెత్తుచున్నాఁడు)

(తెరవాలును)

ఇది పంచమాంకము.

సంపూర్ణము.